

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 11 జులై 2025

పేజీలు 17





# నిలువు దోపిడి

● గంట వ్యవధిలో రెండు సార్లు టోల్ ఫీజు చెల్లించాల్సి వస్తుంది

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మేర్లపాక టోల్గేట్ భారీ నుండి వాహన దారులు. ఆ ప్రాంత ప్రజలను కాపాడాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు. మేధావులు. వాహన దారులు కోరుతున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ప్రతినిత్యం ప్రతిరోజు వేలాది వాహనాలు శ్రీకాళహస్తి కి రావడం జరుగుతుంది. అదేవిధంగా గంట తర్వాత తిరిగి వారి వారి గమ్య స్థానాలకు పోవాల్సి వస్తుంది. గంట వ్యవధిలో ఫోర్ వీలర్ వాహనదారులు టోల్గేట్ ఫీజు రెండు దఫాలు కట్ట వలసి వస్తున్నది. దీని ఫలితంగా శివయ్య భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచురణ స్పందించి శివయ్య భక్తులకు వేసులుబాటు కల్పించాలని కోరుతున్నారు. టోల్గేట్ సిబ్బంది అవగాహన లోపంతో ఆ ప్రాంత ప్రజలను. వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిసర ప్రాంతాలు వాహనదారులకు నెలకు రూ.350 అమౌంట్



మిగతా 2లో


## పీటీఎం సమావేశంలో పిల్లల చేత పనులు

రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం సమీపాన ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో వంట పాత్రలు, టేబుళ్లు మోయించిన వైనం..


5లో






## తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ

గోవిందనామాలతో మార్మోగిన తిరువీధులు


8లో..







# మేర్లపాక టోల్గేట్ వద్ద శివయ్య భక్తులకు నిలువు దోపిడి

మొదటిపేజీ తరువాయి

కట్టి తర్వాత నెల తర్వాత మిగతా అమౌంటు పే చేయాల్సి వస్తుంది. అయితే మేర్లపాక టోల్గేట్ వద్ద వాహన దారులను దోపిడీ చేస్తున్నారు. నెల పూర్తి కాకుండానే ఫోర్ వీలర్ వాహన దారులు బిల్లు చెల్లించాల్సి వస్తుంది. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మేర్లపాక టోల్గేట్ మేనేజ్మెంట్ అనాలోచిత నిర్ణయాలతో వాహనదారులకు పలు ఇక్కట్ల కు. గురవుతున్నారు. టోల్గేట్ సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించలేక పోతున్నారు. దీని ఫలితంగా వాహన దారులు రక్త గాయాలుతో కిందపడి యాక్సిడెంట్లకు గురవుతున్నారు. టూ వీలర్ వాహనాలకు తగినంత ప్లేసు కేటాయించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. శ్రీకాళహస్తి నుండి తిరుపతికి వెళ్లి రావాలంటే మేర్లపాక టోల్ గేట్ వద్ద 210+ (140+70) అవుతుంది చాలామంది ఇబ్బంది పడుతున్నారు. శ్రీకాళహస్తి నుంచి 20 కిలోమీటర్లు దూరంలో ఉన్న వారికి కూడా టోల్గేట్ ఫీజులు తప్పడం లేదు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు స్థానిక ఫోర్ వీలర్ వాహన దారులకు వెసులుబాటును కల్పిస్తూ నెలకు 350 రూపాయలు కట్టినట్లయితే అన్లిమిటెడ్ ట్రిక్స్ అని చెప్పి కట్టించు కుంటున్నారు. కానీ నెల రోజులకు అని చెప్పి కట్టిన రసీదు చూస్తే నెల రోజులకు కాకుండా సుమారు 17 రోజులకు ఇచ్చి భారీ మోసానికి పాల్పడు తున్నారు. ఈ మిగతా ఏడు రోజులు డబ్బును ఎవరికి ఇస్తున్నట్లు ఏమిటి అర్థం కావడం లేదు. దయచేసి సంబంధిత అధికారులు పట్టించు కోవాలని. ఫోర్ వీలర్ వాహన దారులు కోరుతున్నారు. శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలకు తగున్యాయం చేయాలని కోరారు. టోల్గేట్ ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించడంలో విఫలమవు తున్నారు. సిబ్బంది ఉన్న సెల్ ఫోన్ లు. వాట్సాప్. పేస్ బుక్ లలో బిజీగా గడుపుతున్నారు. వాహనదారులను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ అధికారులు స్పందించి మేర్లపాక టోల్ గేట్ ప్రైవేట్ ఏజెన్సీ పై చర్యలు తీసుకొని ఆప్రాంత ప్రజలకు. టూ వీలర్. ఫోర్ వీలర్ వాహనదారులకు అన్ని విధాలా మేలు చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

# వాకాడు ఎస్ఏఎల్సిఈఎఫ్ హైస్కూల్‌లో పీటీఎం



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడులోని ఎస్ఏఎల్సిఈఎఫ్ హైస్కూల్ లో గురువారం ప్రధానోపాధ్యాయులు పిడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ మాట్లాడుతూ పిల్లల చదువులు గురించి చదువులో వాళ్ళు ఎదుగుటకు తల్లిదండ్రులు పాత్ర ప్రాముఖ్యమని తెలిపారు. ఇంటికి వెళ్లాక పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని తెలియజేశారు. పిల్లలను స్కూల్ కి పంపేటప్పుడు వారికి కావలసిన విద్యా సామాగ్రి అందించాలని పిల్లలను సకాలంలో స్కూలుకు పంపించడంలో తల్లిదండ్రుల సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి పూర్వ విద్యార్థులు నరేంద్ర వేము దినకర బాబు మాట్లాడుతూ పూర్వం చదువుకోవాలంటే ఎంతో దూరం వెళ్లి ప్రయాసతో చదవాల్సి ఉంటుంది కానీ ఇప్పటి ప్రభుత్వాలు పిల్లలకు విద్యా సామాగ్రితో పాటు యూనిఫామ్ సన్న బియ్యంతో మంచి భోజనం స్నాక్స్ వారికి అందిస్తుందని ఈ విషయం పిల్లల తల్లిదండ్రులు గమనించి పిల్లల పట్ల కార్పొరేట్ స్కూల్ ను వదిలి గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలని ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం



**కెవిబి పురం మేజర్ న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో ఓపిక వచ్చే రోగుల సంఖ్యను పెంచాలని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ హరి ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యో నారాయణ హరి అన్నట్టు ప్రాణాలను కాపాడడంలో ఒక్క వైద్యులకు మాత్రమే అవకాశం ఉంది అన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు హేమభూషణం,దణేష్ కుమార్, వైద్యులు విద్యాసాగర్, గైనకాలజిస్ట్ రిహాన్ నాజ, చిన్నపిల్లల వైద్యులు చంద్రన్,టిడిపి నాయకులు సుబ్రమణ్యం రాజు,అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు రమణ, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# రేస్ స్కూల్‌లో మెగా పిటియం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామములో ఉన్నా రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేశారు. విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ ను తల్లి దండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయినిరాలు మరియు ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాల ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరెస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల వివరాలు తెలుసుకొన్నారు. అనంతరం కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య విద్యార్థుల తల్లి దండ్రులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త ప్రేమ్‌కుమార్ పాల్గొని విద్యార్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలును తల్లి దండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరెస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, ప్రేమ్ కుమార్ గారు, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, విద్యార్థిని తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు





**వాకాడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు మండలం గంగన్నపాలెం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా గుడిలో గురువారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపా రాధన,చతుర్దశ కళశ స్నపన, విశేష హోమములు, పూర్ణా హుతి తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ములు వైభవంగా భక్తుల భగవాన్నామ స్మరణల మధ్య జరిగాయి. అలాగే వాకాడలోని శిరిడి సాయిబాబా ఆలయంలోనూ గురుపౌర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# నకిలీ విజిలెన్స్ అధికారుల అరెస్ట్

## నగదు డమ్మీ తుపాకీ స్వాధీనం.. సీఐ మంజునాథ రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్:** ప్రభుత్వ విజిలెన్స్ అధికారులమని ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి నగదు డిమాండ్ చేసే ముఠాను అదుపులోకి తీసుకున్న గాజులమండ్యం సిఐ మంజునాథ రెడ్డి. వీటిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. సిఐ మంజునాథ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మండలంలోని తిమ్మయ్య గుంట గ్రామానికి చెందిన కృష్ణంరాజు ఇచ్చిన సమాచారం వరకు రెవిన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఒక ముఠాగా ఏర్పడిందన్నారు. మొదటి లక్ష్యంగా వడమాలపేట మండలం ఎస్వీపురం గ్రామానికి చెందిన విఆర్ఓ భూపతినే లక్ష్యంగా చేసుకుని కేఎల్ఎం హాస్పిటల్ వద్దగల న్యూ బాలాజీ నగర్ లోని అతని ఇంటికి ఏలూరు చెందిన కాశీ విశ్వేశ్వ రయ్య, తెలంగాణ రాష్ట్రం మంచిర్యాలకు చెంది న సంతోష్, శంషుద్దీన్ సాధారణ దుస్తుల్లో వచ్చి తాము విజిలెన్స్ డిపార్ట్మెంట్ కి చెందిన వారని బెదిరించారు. విఆర్ఓ భూపతి పై అవినీతి ఆరోపణలు వచ్చాయని ఏసీబీకి రిపోర్ట్ పంపు పోతున్నామని బెదిరించారు. డమ్మీ తుపాకి చూపించి ఐదు లక్షలు డిమాండ్ చేశారన్నారు. దీంతో విఆర్ఓ భూపతి భయంతో తాత్కాలి కంగా ఒకటిన్నర లక్ష ఇచ్చి మిగిలిన మొత్తాన్ని సిద్ధం చేసుకోమని చెప్పి వెళ్లిపోయారు. మిగతా డబ్బు కోసం వారు ఫోన్ చేయడంతో భయంతో విఆర్ఓ భూపతి గాజులమండ్యం పోలీస్లకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తూకివాకం జంక్షన్ వద్దకు వస్తే మిగతా డబ్బు ఇస్తానని భూపతి చెప్పడంతో గాజులమండ్యం పోలీసులు నిఘా వేసి చాకచక్యంగా వ్యవహరించే ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కీలక నిందితుడైన తిరుపతికి చెందిన నరేంద్రను అతని నివాసం దగ్గర అరెస్ట్ చేశారు. నకిలీ విజిలెన్స్ అధికారులను జ్యుడీషియల్ రిమాండ్కు తరలించామని సిఐ తెలిపారు. గాజులమండ్యం పోలీసులను తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు. ఎవరైనా తాము ప్రభుత్వ అధికారులమని అని వచ్చి డబ్బులను ఇవ్వమని ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం ఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ మణి, కానిస్టేబుల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొక్కుపాడు హైస్కూల్లో పేరెంట్స్ మీటింగ్

**కోట, మేజర్ న్యూస్:** కోట మండలం కొక్కుపాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా పేరెంట్స్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బంగారు భవిష్యత్తు కోసమే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మరియు స్కూల్ కి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్కూల్ యాజమాన్యానికి పలగాటి భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే కుటుంబంలోఎంతమంది ఉన్నా తల్లికి వందనం ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాట వేస్తుందని అన్నారు.



## బాబా దర్శనంతో భక్తుల్లో మానసిక ప్రశాంతత



**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** గురు పౌర్ణమి పురస్కరించుకుని కొంకా వీధిలోని శిరిడి సాయిబాబాను దర్శించుకోవడం వల్ల ఎంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పి.భువన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం గురు పౌర్ణమి ని పురస్కరించుకొని కొంకా వీధిలోని శిరిడి సాయి బాబాను భువన్ కుమార్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వీరికి ప్రత్యేక దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల భువన్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షిరిడి బాబాను దర్శించుకోవడం వల్ల అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి అని, నిష్ఠతో ఏ పని చేసినా ఆ బాబా దయతో నెరవేరుతాయి అన్నారు. భక్తులకు ప్రసాదాన్ని భువన్ కుమార్ రెడ్డి దంపతులు వితరణ చేశారు.

## నగరి బైపాస్ రోడ్డులో మట్టిదిబ్బకు ఇబ్బంది పడుతున్న ప్రజలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్నటి వంటి ఓంశక్తి గుడి పక్కనున్న బస్ షెల్టర్ నందు మట్టి దిబ్బ గత కొద్ది నెలలుగా నున్నది దీనివలన ప్రజలకు వాహన చోధులకు చాలా ఇబ్బందికి గురవుతున్నారు, ముఖ్యంగా ఆది బైపాస్ రోడ్డు పక్కనుండుటవల్ల నగరి నుండి బైపాస్ రోడ్డు కు చేరుకునే క్రమంలో వాహన దారులు రాత్రి పూట చాలా ఇబ్బందికి గురవుతున్నారు పక్కనే బస్ షెల్టర్ నందు రద్దీగా ఉండడం వల్ల ప్రజలు రోడ్డు పై ఉండవలసి వస్తున్నది, కావున దీనికి సంబంధించిన అధికారులు మొద్దు నిద్ర విడనాడి వెంటనే ఆ మట్టి దిబ్బను అక్కడ నుండి తొలగించాలని స్థానిక ప్రజలుమరియు వాహన దారులు కోరుతున్నారు.

## ఘనంగా మెగా తల్లిదండ్రుల సమావేశం



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మిట్టపల్లి ప్రభుత్వ పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంను ఘనంగా నిర్వహించారు.కుప్పం ముద్దుబిడ్డ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినటువంటి మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా కుప్పం మండలం మిట్టపల్లి ప్రభుత్వ పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లి తండ్రులు, పాఠశాల చైర్మన్ ఉపాధ్యాయ బృందంతో జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చలపతి, హైదర్ వాలి తదితరులు పాల్గొన్నారు.

## 20 న పెరిపల్లం శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడి కృతిక జాతర



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన పెరిపల్లం శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడి కృతిక జాతర వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చెక్కునత్తం మణి పేర్కొన్నారు.కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ కుసూరు గ్రామం వద్ద పెరిపల్లం శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడి కృతిక జాతర, కావడి చెల్లింపులు ప్రచార గోడ పత్రికను గురువారం ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, చెక్కునత్తం మణి, కనకరాజు,దేవేంద్ర మునిరత్నం, సుందర్, నాగవేలు, తిమ్మప్ప, వెంకటాచలం తదితరులు ఆవిష్కరణ చేశారు.

## గురువు లేనిదే విద్య లేదు



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** గురువు లేనిదే విద్య లేదని వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని వీరప్పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ గురువు లేనిదే విద్య లేదని, జీవన దారిలో ప్రతి అడుగునా వెలుగునిచ్చే గురువు స్థానం అమూల్యమన్నారు.మెరుగైన విద్య, వసతులు అందించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వీరప్పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పార్వతి, ఉపాధ్యాయులు లావణ్య, డి.చిన్న రెడ్డెప్ప, సచివాలయ కార్యదర్శి రాజశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటరమణ, విద్యా కమిటీ చైర్మన్ నాగభూషణం, వైస్ చైర్మన్ తేజోవతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**తడ మేజర్ న్యూస్:** మండలంలోని తడ జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం గురువారం అత్యంత పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైస్కూల్ చైర్మన్ సౌజన్య , వైస్ చైర్మన్ లోకేష్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. స్కూల్ హెడ్మాస్టర్ హరిత విద్యార్థి తల్లిదండ్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల కు ఆటల పోటీలు నిర్వహించి తల్లిల చేత ప్రోగ్రాం ని ఏర్పాటు చేసి ప్రథమ,ద్వితీయ, తృతీయ, గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం పిల్లలకు తల్లిదండ్రుల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా హైస్కూల్ స్టేజ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తల్లి వందనం బాలికలు గూరించి అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తొండ రవి , సౌజన్య టీచర్లు శైలజ, కళ్యాణి, వేమయ్య, రమణయ్య, చెంగయ్య, జితేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా అటవీ ప్రాంతంలో 22ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**- నలుగురు స్మగ్లర్ల అరెస్టు - మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్ అటవీప్రాంతంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 22 ఎర్రచందనం దుంగలు, మూడు మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ ఎం. మురళీధరరెడ్డి టీమ్ బుధవారం రాత్రి నుంచి సానిపాయ పరిధిలోని వీరబల్లి మీదుగా గడికోట వైపు కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున నాయనూరు ప్రాంతం చేరుకోగా అక్కడ మూడు మోటారు సైకిళ్లు కనిపించాయి. సమీపంలో కొందరు వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని చుట్టుముట్టే క్రమంలో వారు పారిపోదానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి నలుగురిని పట్టుకున్నారు. అక్కడ పరిశీలించగా 22ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాల తల్లిదండ్రుల కమిటీ పండుగ వాతావరణంలో జరుపుకోవడం గర్వకారణంగా ఉంది

**- మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాస్ రావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు తమ తల్లిదండ్రులకు గ్రామానికి రాష్ట్రానికి, బాగా చదువుకున్న మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కుప్పం పబ్లిక్ స్కూల్, కుప్పం జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రుల పేరెంట్స్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడం తనకు గర్వంగా ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు సరైన పద్ధతిలో చదువుతున్నారా లేదా అని పర్యవేక్షించాలని సూచించారు. ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ కమిటీ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రీడా పోటీలను నిర్వహించి వారికి కమిషనర్ చేతులమీదుగా బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం పబ్లిక్ స్కూల్ చైర్ పర్సన్ శాంత నాగరాజ్, ప్రిన్సిపాల్ దమయంతి, ప్రియ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ, లయన్స్ క్లబ్ కుప్పం అడ్వైసర్ మహేష్, ఐటీసీ సంస్థ ప్రతినిధులు సత్య శ్రీనివాస్, కుమారి, కుప్పం మున్సిపాలిటీ సిబంది నవీన్ తాజ్ , మౌనిక, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం : చల్లా బాబు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం తలచే పేదరిక నిర్మూలన సమాజాన్ని నిర్మిద్దామని పుంగనూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గస్థాయి అధికారులు ప్రజాప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా పి4 కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయాలన్నారు. పేద కుటుంబాలను దత్తత తీసుకున్న ధనవంతులు వారిని అన్ని రంగాల్లో ముందుకు తేవాలని విజ్ఞప్తి చేశారు. ఎర్ర గంగనపల్లి లక్ష్మణ్ రాజు (ప్రతి రాజు), రాజులూరు సుదర్శన రాజు, అదేవిధంగా కొత్తపల్లి డాక్టర్ సురేంద్రబాబు, తెలుగుదేశం పార్టీ యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజు లు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను అభివృద్ధిలో తెచ్చే విధంగా ముందుకు వచ్చారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ద్వామా పిడి రవి, ఎంపీడీవో లీల మాధవి, పుంగనూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ పార్వతి, పుంగనూరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసిల్దార్లు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చేతి పంపులను సక్రంగా వినియోగించుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పంచాయతీల పరిధిలోని చేతిపంపులను సక్రమంగా వినియోగించుకోవాలని ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. గురువారం మండలంలోని పెరుమాళ్ళపల్లిలో జరుగుతున్న చెత్త సేకరణ పనితీరును ఆయన పరిశీలించారు. పంచాయతీ పరిధిలోని చేతి పంపులను తనిఖీ చేశారు. చేతి పంపు నీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

10సీటీఆర్15



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. శ్రీకాళహస్తి కాసాగార్డెన్ ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి డీఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ.. నేటి తరాన్ని, బావి భారత పౌరులను ప్రస్తుతం పట్టిపీడిస్తున్న ఏకైక సమస్య మొబైల్ ఫోన్, సోషల్ మీడియా అన్నారు. యువత మొబైల్ ఫోన్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాపోయారు. మొబైల్ ఫోన్లకు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచి జరుగుతుందని కితాబిచ్చారు. విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలని సూచించారు. తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావచ్చని చెప్పారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ సంజీవకుమార్, టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి, ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు కోటేశ్వరి, దేవకి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ, సైబర్ క్రైమ్ పై అవగాహన...



**చిత్తూరుక్రైమ్ మేజర్‌న్యూస్:** కన్నన్ గవర్నమెంట్ హై స్కూల్ నందు గురువారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య హాజరై పిల్లలకు సైబర్ క్రైమ్ మరియు మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ఈ దశలో మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుం దన్నారు. నకిలీ అకౌంట్లతో సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం తదితర అంశాలపై తగు జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఏఎస్ఐ తులసిరాం పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ఎస్టీలకు ఇంటి స్థలాలు అందించాలి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ వాసులకు రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు శివకుమార్ కోరారు. శ్రీకాళహస్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆయన ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఎల్లంపల్లి ఎస్టీ కాలనీలో 65 కుటుంబాలు ఇల్లు లేకుండా తీవ్ర అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు కాలనీలో పర్యటించి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసులకు ఇళ్ల స్థలాలతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బత్తయ్య, చెంగల్ రాయులు, రమణమ్మ, సుబ్బయ్య, వెంకటేష్, శాంతి, వెంకటయ్య, ద్రౌపతి, సుబ్బమ్మ, రమణయ్య, నాగమణి, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి: కలెక్టర్

**విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం బదులు మైదానంలో ఆటలాడుకోవాలి: ఎస్పీ**

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** డ్రగ్స్‌కు విద్యార్థు



లు దూరంగా ఉండాలని, విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం బదులుగా మైదానంలో ఆటలాడుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠచందోలు తెలిపారు. బుధవారం రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్యగారి పల్లి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో మెగాపేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగ స్వాములు కావాలని కోరారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచితంగా నెలకు రూ.5వేలు ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలని తెలిపారు. మోడల్ స్కూల్లో సుమారు 500 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనుకుంటేతరచూ పాఠశాలలకు వెళుతూ ఉండాలన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమని భావించి దీనిని సార్ధకం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా టీచర్ మీటింగ్‌ను రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాలలో ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం తమ బాధ్యతగా భావించాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులలో పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ఈ పోటీలో నెగ్గాలంటే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన పట్టుదల, కృషి ఉండాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు బాగా చదువుకోవాలని ఆరోగ్యంగా సత్ప్రవర్తనతో ఉండాలని కోరుకుంటారన్నారు. కొంత మంది తల్లిదండ్రులు వారి పిల్లలకు అవసరం లేక పోయినా మొబైల్ ఫోన్లు, మోటార్ బైక్‌లు కొనిస్తున్నారన్నారు. పిల్లలు విద్యార్థి దశలో సోషల్ మీడియాకు, మొబైల్‌కు బానిసలు కావడం వలన ఆటలకు దూరమవుతున్నారన్నారు. దీని కారణంగా శారీరక, మానసిక ఉల్లాసం కోల్పోతున్నారన్నారు. పిల్లల చేతికి మొబైల్ ఫోన్లు ఇవ్వడానికి బదులుగా వారిని మైదానంలో ఆటలాడనిస్తే శారీరకంగా దృఢంగా అవుతారన్నారు. దీంతోపాటు విద్యార్థులకు కల్తీ లేని పౌష్టికాహారం అందించాలన్నారు.



అనంతరం మొక్కలు నాటారు. ఈ పాఠశాలలో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా రిషిత, భరత్‌కుమార్ నాయుడు, వీణా వాణిలకు షైనింగ్ స్టార్ అవార్డులు సాదియా, రీద, గీతిశ్రీలకు ఎన్ఎంఎంఎస్ అవార్డులను ప్రధానం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో ఇష్ట గోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్నారు. సివిల్ సర్వీసెస్ విషయాలను గురించి విద్యార్థులు ప్రశ్నించగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరు యుపీఎస్ పరీక్షలకు అర్హులు పరీక్షల్లో ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షలు నిర్వ హిస్తారన్నారు. విద్యార్థులు తొమ్మిదో తరగతి నుండి వివిధ దినపత్రికలపై పట్టు ఉండాలని తెలిపారు. ప్రతిరోజు అనేక అంశాలపై సుమారు నాలుగు గంటల పాటు చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాలలో వివిధ భవననిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, తహసీల్దార్ అమరనాథ రెడ్డి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రదీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే చిత్తూరు అభివృద్ధి సాధ్యం

**చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మారుస్తాం**

**అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతాం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రమైన చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని ఉద్ఘాటించారు. చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఏపీఎస్ ఆర్టీసీ, భాస్కర హోటల్ సమీప రోడ్డైన చిత్తూరు రహదారి మార్గాల విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియాతో మాట్లాడారు. ఏ ప్రాంతమైన రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే అది ప్రగతి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విషయాలను వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు సర్వతో ముఖాభివృద్ధే తమ ప్రథమ కర్తవ్యంగా గుర్తెరిగి, అహర్నిశలు శ్రమిస్తున్నట్టు ఎంపీ, ఎమ్మెల్యే చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ సీనియర్ నేతలు కాజూరు బాలాజీ, త్యాగరాజు, యువరాజుల నాయుడు, మాజీ కార్పొరేటర్ ఆనంద్ బాబు, కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## ఎస్వీయూలో ఆధునీకరణ పనులు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్వీయూ పరిపాలనా భవనంలో పలు సెక్షన్ల ఆధునికీకరణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో గురువారం ఎస్టాబ్లిష్మెంట్ 1, 2, 3 సెక్షన్ల మరమత్తు పనులను వర్సిటీ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ప్రారంభించారు. ఇందులో ప్రదానంగా కంప్యూటర్, శీతలీకరణ. ఆన్లైన్ సదపాయం వంటివి ప్రత్యేకంగా అమర్చనున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులు సురేష్, నరసింహులు, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** తన మీద ఉన్న నమ్మకంతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాకాల సింగిల్‌విండో చైర్‌పర్సన్‌గా పదవి ఇవ్వడం జరిగిందని, అదే నమ్మకంతో పాకాలలో ఉన్న సింగిల్‌విండో సహకార బ్యాంకును లాభాలబాట తీసుకెళ్తానని, అదేవిధంగా మండలంలో ఉన్న రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆమె తెలియ జేశారు. గురువారం తనకు పదవి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే నానిని కలిసి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.



## చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుపరి పాలన

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే సుపరిపాలన జరుగుతోందని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ చెప్పారు.



గురువారం కొర్లగుంట వినాయక నగర్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయన్నారు. అర్హులైన పేదలందరికీ సూపర్ సిక్స్ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని చెప్పారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా అభివృద్ధి చెందబోతోందని చెప్పారు. వచ్చే నెల 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పనులలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్లు బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ మునిరామయ్య, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది

**నల్లపరెడ్డి ప్రసన్న ఇంటిని ధ్వంసం చేయడం హేయమైన చర్య : మాజీ ఎమ్మెల్యే కిలివేటి**



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్రంలో నారా లోకేష్, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని. ఇందులో భాగంగా అది కాస్తా నెల్లూరు జిల్లాని తాకిందని సూళ్లూరుపేట మాజీ శాశన సభ్యులు కిలివేటి సంజీవయ్య గురువారం సూళ్లూరుపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. రాజ కీయంలో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే కాని వేము రెడ్డి ప్రశాంతి రెడ్డి 6 సార్లుగా ఎమ్మెల్యేగా గెలిచిన ప్రసన్నకుమార్ రెడ్డిని దిమర్శించడం దానికి ప్రతి విమర్శ చేయడం జరిగింది. అంత మాత్రాన వేము రెడ్డి కుటుంబం తెలుగు దేశం పార్టీకి చెందిన రౌడి మూకలతో ఇల్లు ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు.

ఒక వేళ ప్రసన్న కుమార్ రెడ్డి మాటలు నీకు భాదగా అనిపిస్తే చట్ట పరంగా పోవాలి అంతే కాని మాజీ మంత్రి దివంగత శ్రీని వాసులు రెడ్డి భార్య 85 సం ఆమె బంటరీగా ఉన్న సమయంలో 200 మంది ఇంట్లో చొరబడి ఆమెను భయభ్రాంతులకు గురి చేసి ఇంటిలో ఉన్న వస్తువులను పగల గొట్టడం మీకు న్యాయమే నా. ఆమె కూడా ఒక మహిళా కాదా అని అన్నారు. గతంలో స్వయానలో కేష్ మేన మామ హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ అన్న మాటలు తెలుగు దేశం పార్టీ మహిళలకు గుర్తు లేదా. అమ్మాయి కుబడితే ముద్దు అయినా పెట్టాలి. లేదా కడుపు అయిన చేయాలి అన్న మాటలు మరిచి పోయారు. అదే విధంగా మంత్రి వంగ ల పూడి అనిత, రోజమ్మ అన్న మాటలు అవి గుర్తుకు రావడం లేదా అని గుర్తు చేశారు. మీరు మాట్లాడితే తప్పు లేదు.మేము మాట్లాడితే మా పై కేసులు తప్పుడు కేసులు పెడతార. మాకు సమయం వస్తుంది. అప్పుడు చూస్తాం. అత్త చేస్తే తప్పు లేదు గాని కోడలు చేస్తే తప్పా .. గురిగింజ సామెతను గుర్తు చేశారు. ఇంటిని ధ్వంసం చేస్తే కేసు లేదు గాని. అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యే కేసు పెడితే మాత్రం కేసు కట్టారు. ఇది రాష్ట్రంలో పోలీసుల తీరు. మాకు చట్టాలు తెలుసు మేము ఏ. విధంగా ఎదుర్కోవాలి. ఇక నైనా ఈ లాంటి చర్యలకు పాల్పుడి తే మేము కూడ తిరగబడే పరిస్థితులు లేక పోలేదని అన్నారు. ఈ కార్య క్రమంలో సూళ్ళూరుపేట మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి. ఎ సురేష్, శ్రీదర్.రమేష్ రెడ్డి. కృపాకర రెడ్డి, చిన్ని సత్యనారాయణ, రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో జగన్ రెడ్డి కనుమరుగయ్యే పరిస్థితి

**టీడీపీ నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసిపి పార్టీ రాబోయే రోజుల్లో కనుమరుగయ్యే పరిస్థితి ఉందని తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు చెప్పారు. గురువారం తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చినబాబు మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో తోతాపురి మామిడికాయలను కిలో 16 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని జగన్ రెడ్డి చెప్పడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆ రాష్ట్రంలో తోతాపూరి పంట దిగుబడి ఎక్కువగా ఉండటంతో కొనుగోలు చేసే దిక్కు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆంధ్రప్రదేశ్లో కొనుగోలు చేయాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారని గుర్తు చేశారు. గత మూడు నెలల గురించి ఏనాడు రైతుల గురించి జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు ఉన్నట్లు ఉండి రైతుల మీద ప్రేమ ఒలకపోస్తున్నట్లు నటించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పలనాడు పర్యటనలో జగన్ రెడ్డి సింగయ్యను కారుతో తొక్కించి చంపిన ఘటన ప్రజలు ఇంకా మరిచి పోలేదన్నారు. బంగారుపాలెం మండలంలో జగన్ రెడ్డి పర్యటన సందర్భంగా అదే పార్టీకి చెందిన ఓ రైతుకు చెందిన మామిడికాయలను రోడ్లమీద పోయించి ధరలు లేక రైతులు రోడ్లమీద పోశారని బూటకపు నాటకాలు ప్రజలందరూ తెలుసుకున్నారు అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అండ్ కో విధ్వంశాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, అలాంటి కుట్రలను తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు తిప్పి కొడుతోందని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పర్యటన దండ యాత్రకు బల నిరూపణకు వచ్చినట్లే ఉంది గాని రైతులకు పరామర్శించడానికి వచ్చినట్లు ఏ కోశానా కనపడలేదన్నారు. జగన్ రెడ్డి పర్యటనకు ముందే స్థానికంగా ఉన్న జిల్లా నాయకులు రైతులతో మాట్లాడి అవగాహనతో వచ్చి ఉండాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా న్యాయబద్ధంగానే ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేశామే కానీ, ఏనాడు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడలేదన్నారు. పలు అవినీతి, అక్రమస్తుల 11 కేసులలో ముద్దాయిగా ఉన్నాడని త్వరలో జైలుకుపోవడం ఖాయమన్నారు. దీంతో రాష్ట్రంలో ఆ పార్టీ కనుమరుగయ్యే అవకాశం ఉందని జోష్యం చెప్పారు. బంగారుపాళ్యం పర్యటనలో ఓ మీడియా ప్రతినిధి పై వైసీపీ నేతలు దాడులు చేయడం పై వెంటనే గాయపడిన ఫోటోగ్రాఫర్ శివకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆ కుటుంబానికి జగన్ మోహన్ రెడ్డి తగు న్యాయం చేయాలని వట్టికుంట చిన్నబాబు డిమాండ్ చేశారు.

# పీటీఎం సమావేశంలో పిల్లల చేత పనులు







**రేణిగుంట మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన ప్రభుత్వం పాఠశాల ఉపాధ్యాయుల వ్యవహారశైలి గతి తప్పింది. వారి చేత పనులు (వంటి పాత్రలు) మోయిస్తూన్న ఘటన గురువారం సూర్య దినపత్రిక కెమెరా కంటి చిక్కింది. రేణిగుంట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపాన ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేత వంట పాత్రలు, టేబుల్లు మోయించిన ఘటన చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన భోజనం కార్యక్రమం అనంతరం తిరిగి వాటిని పాఠశాలలో చేరవేసే పనుల విద్యార్థులు చేత చేపించారు. ఈ పనులు అన్నీ సిబ్బందితో, స్వీపర్‌తో చేయించాల్సిన పనులను విద్యార్థుల చేత చేయించడం పై పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే న్యాయపరమైన విద్య అందుతుందని పంపిస్తే పాఠశాల ఉపాధ్యాయులు తమ పిల్లలతో ఇలాంటి పనులను ఎలా చేయిస్తారని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# మోత మోగుతున్న కరెంట్ బిల్లులు.. లక్షల్లో బిల్లలు

**బిల్లు చూస్తే గుండెపోటు తప్పదు.. మమ్మల్ని కాపాడండి కలెక్టర్ సార్**



**వి.కోట మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మేము గత15 సంవత్సరాలు వి.కోట పట్టణంలో కార్పెంటర్ అంగడి నడిపిస్తున్నాము. ఇటీవల జరిగిన స్మార్ట్ మీటర్ మార్పిడి అని మీటరు మార్చినప్పటి నుంచి కరెంట్ బిల్లు లక్షల్లో వస్తుంది. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొత్తుకున్న పట్టించుకున్న పాపానికి పోలేదు. విద్యుత్ కార్యాలయాన్ని వెళ్లి దురుసుగా చాలా నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ మీరు కట్టకపోతే మీటరు పీక్కు వెళ్తామని హుఖం జారీ చేశారు. మేము అక్కడ నుండి వెనుక తిరగాల్సి పట్టింది. లక్షల్లో కరెంట్ బిల్లు వస్తే ఎలా కట్టేది అని మేము అడుగుతున్న మీరు ఏమైనా చేసుకోండి బిల్లు కట్టాలి అధికారియహుకం జారీ చేశారు. మా దుకాణానికి మామూలు మీటర్ తీసివేసి స్మార్ట్ మీటర్ బిగించినప్పుడు కనీసం మాకు విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి నోటీసు జారీ చేయలేదు తెలియజేయలేదు. మొదటి నెల అందజేయల్సిన 1వ తేదీ బిల్లు మాకు ఇవ్వకుండా అదేనెల 20 తేదీ ఇస్తున్నారు. ఆ నెల బిల్లు రూ.56755లు వచ్చింది. అడిగితే వచ్చే నెల బిల్లు కూడా అంతే వస్తుందని చెప్పి లైన్మెన్ మనోహర్ నిర్లక్ష్యంగా దురుసుగా చెప్పి వెళుతున్నాడు. తర్వాత నెల బిల్లు రూ.49 వేలు వచ్చింది. ఏం సార్ ఇది అని అడిగితే కట్టాలి మాకు సంబంధం లేదు కట్టాల్సిందే చెబుతున్నారు. తర్వాత ఏఇ మా బాధను తెలియజేస్తే మా మాట వినకుండా పేడిచేవి పెట్టాడు మా బాధను పట్టించుకోలేదు. లక్ష రూపాయలు మీరు కట్టాల్సిందే. ఈ పరిష్కారం ఎలా అంటే అధికారులు ఎవరు చెప్పడం లేదు. ప్రతి నెల రూ.3వేలు వస్తున్న బిల్లు ఒకేసారి లక్షల్లో ఎలా కట్టాలని దుకాణదారుడు గుండెలు బాదుకుంటున్నాడు. పెద్ద అధికారులకు పలుసార్లు అర్జీలు పెట్టిన పట్టించుకోని పాపానికి పోలేదు. ప్రతి కార్పెంటర్ అంగడి దగ్గర స్మార్ట్ మీటర్ మార్పిడి చేసినవాళ్ళకి కూడా ఇలానే వేళల్లో లక్షల్లో బిళ్ళలు వస్తున్నాయని ఏఇ తెలియజేస్తే మా చేతుల్లో ఏమీలేదు ఉన్నతాధికారులని సంప్రదించండని తెలియజేశారు. మా మీద దయ ఉంచి ఈ సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని అధికారుల్ని కోరుతున్నారు. మేము రోజు కూలి బతుకులతో బతుకుతున్నాం ఆర్థికంగా ఈ 4 నెలలో చాలా నష్టపోయాం మా దగ్గర పనిచేసే కూలీలకు కూడా ఉపాధి లేకుండా పోతుందని వెంటనే కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాము.





# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

**సుపరిపాలనలో తొలి అడుగులో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని.. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం కంటే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలోనే ఎక్కువ అభివృద్ధి పనులు, మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం చిత్తూరు నగరపాలక పరిధిలోని 45, 46, 47, 48, 49 వార్డు పరిధిలో ఇంటింటికి వెళ్లారు.





ఎమ్మెల్యే వెళ్లిన ప్రతిచోట స్థానికులు, తెదేపా నాయకులు మంగళ హారతులు పట్టి.. పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను, సాధించిన విజయాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 47వ డివిజన్ పరిధిలో బాలికలకు సైకిళ్లను, మహిళలకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కాజూరు బాలాజీ, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి , 46, 47వ డివిజన్ ఇన్చార్జులు సురేష్ బాబు, ఉదయ్ కుమార్, 46వ డివిజన్ అధ్యక్షుడు సురేష్ స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి గంగమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి క్రైమ్, తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** శెట్టిపల్లి నడివీధి గంగమ్మ తల్లని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురు వారం ఉదయం దర్శించుకు న్నారు. ఎన్డీఏ నాయకులు రామకృష్ణ, బాల మురళీ కృష్ణలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు స్వాగతం పలికి దర్శనం చేయించారు. కాగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. పూజలు అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ నడివీధి గంగమ్మ ఆశీశ్శులు శెట్టిపల్లివాసులపై మెండుగా ఉండాలని మొక్కుకున్నట్లు చెప్పారు. మూడేళ్ళకు ఒకసారి జరిగే జాతరలో ప్రజలంతా భాగస్వాములు కావడం సంతోషకరమని ఆయన తెలిపారు. జాతర తెలుగుప్రజల జీవన విధానంలో ఒక భాగమని ఆయన చెబుతూ నేటికి ఆ సాంప్రదాయాలను పాటించడం గొప్ప విషయమని ఆయన చెప్పారు. మంగళవారం ప్రారంభమైన జాతర శుక్రవారంతో ముగియనుంది. శుక్రవారం మూలస్థానమ్మ రూపంలో ప్రజలకు దర్శనం ఇవ్వనుంది.

## పండుగలా మెగా తల్లిదండ్రుల సమావేశం



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాల ల్లో గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ పండుగ వాతా వరణంలో నిర్వహించడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ మోహన్ సింగ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, పాఠశాల చైర్మన్ అల్లా బగష్, వైస్ చైర్మన్ రియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండ లంలోని విధ్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూ ల్స్‌లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశాన్ని డైరెక్టర్ విద్యాప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మేరీ అధ్యక్షతన అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయం ఉట్టిపడేలా,రంగు రంగుల హరివిల్లులతో తల్లిదండ్రులు కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. ఈ మెగా పేరెంట్ మీటింగ్ 2.0 వల్ల పిల్లలు ఉజ్వల భవిష్యత్తు కు మార్గదర్శి అని,పిల్లలు వారి తల్లిదండ్రులుతో పాఠశాలలో మమేకమై ఉపాధ్యాయులు సలహాలు సూచనలు తెలుసుకుని వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. పిల్లల మానసిక, స్థిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తుండా లని ఆమె పేర్కొన్నారు. అనంతరం తల్లిదండ్రులు కు ఆటలు పోటీలు నిర్వహించి,పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో విద్యాస్ వికాస్ స్కూల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రాథమిక ప్రాథమిక ఉన్నత ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల ఉన్నత పాఠశాల జిల్లా విద్యాశిక్షణ సమస్త డైట్ ఉన్న పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ మాట్లాడుతూ పేదరికం పోవాలంటే విద్య ఒకటే మార్గం అందుకని, తల్లిదండ్రులు తమ పిల్ల ల్ని సక్రమమైన మార్గంలో నడుపుతూ స్కూల్‌కి పంపాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో చంద్రమౌళి ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు శేఖర్, నాదముని రెడ్డి, మోహన్ మ్మ లలిత, నరేంద్ర కుమార్, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఈవో నాగరత్నమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి చెందాడు. మండలంలోని శెట్టి పేట పంచాయతీ మేకల చిన్నపల్లి కి చెందిన అగస్తప్ప 65 కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో చౌడేపల్లి పట్టణంలో తన అవసరాలను ముగించుకొని ఇంటికి టూ వీలర్ పై వెళుతుండగా చౌడేపల్లి తిరుపతి ప్రధాన రహదారిలో ఆమినిగుంట వద్దగల పందిళ్ళపల్లి మలుపు మలుపులో ఎదురుగా వస్తున్న కారు స్కూటర్ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అగస్తప్ప తలకు బలమైన గాయమైంది. తీవ్ర గాయాల పాలైన అతన్ని మదనపల్లి అటు నుంచి తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకువచ్చేసారు. ఈ క్రమంలో గురువారం అగిస్తప్ప మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుమారుడు రమేష్ స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు.

## నూతనరోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్ల నిధులు విడుదల

**- ఎమ్మెల్సీకంచర్ల శ్రీకాంత్**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో అభివృద్ధిని పరుగులు పెట్టించడం జరుగుతోంది. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో 9.1 కి. మి లు రూ.4.50 కోట్లతో నిన్న బీటి రోడ్డును ప్రారంభించాం. నేడు మళ్ళీ కుప్పం పలమనేరు రహదారి నుండి కర్ణాటక సరిహద్దు వయా చిన్నగాండ్లపల్లి వరకు 5.6 కిలోమీటర్లు రూ.1.70 కోట్లతో బీటి రోడ్డు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజ చేశారు. మరో 62 రోడ్డు పనులకు సంబంధించి రూ.20.50 కోట్లు మంజూరు చేస్తూ సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేశారు. గత ప్రభుత్వంలో ఏ రోడ్డుకు తట్ట మట్టి వేయలేదు.. ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న సీఎంకి నియోజకవర్గ ప్రజలు, టిడిపి నాయకులు ఎప్పటికీ రుణపడి ఉంటాం ఈ కార్యక్రమంలో గౌనివారి శ్రీనివాసులు డాక్టర్ సురేష్ మండల అధ్యక్షుడు, విశ్వనాథ నాయుడు విజయరామరెడ్డి చంద్ర పీవీ నాగరాజు ముఖ్యనాయకులు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అనసూయ , ఆర్ఎస్ మనీ విజయ్ కుమార్ ఉదయ్ కుమార్ పిఆర్ లోకేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్..



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** వలస కార్మికుల ప్రతిరోజు మూడు మండలాల నుంచి బెంగళూరుకు వెళ్లి తమ పనులు చేసుకోవడం జరుగుతుందని, ఈ పరిస్థితులను గ్రహించి బస్సు ఏర్పాటు చేసిన పిఎస్ మహేష్ నాయుడుకి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చెప్పాల్సి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ తెలిపారు. గురువారం మండలంలోని సింధూ రాజపురం గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి సన్నిధిలో వెన్షన్ కంపెనీ ద్వారా బెంగళూరు టు పుల్లూరు క్రాస్ సర్వీసును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం బెంగళూరు ఇట్టి మడుగు అబ్బా నాయుడు స్టూడియో వద్ద 5 గంటలకు ఉదయం బస్సు బయలుదేరి చిత్తూరు నుంచి వయా గంగాధర నెల్లూరు, తూగుండ్రం, రంగాపూర్ క్రాస్ మూడు మండలాలు అంటే పాలసముద్రం, ఎస్ఆర్ పురం, గంగాధర్ నెల్లూరు మీదుగా వెళ్లి పుల్లూరు క్రాస్ కు 12 కు చేరుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని సదరు ప్రజానీకం ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు ఐ టి డి పి ఉపాధ్యక్షులు పిఎస్ మహేష్ నాయుడు, జయశంకర్ నాయుడు , రాజశేఖర్ నాయుడు దేవపత్నీ ధనుంజయ నాయుడు, బాలాజీ నాయుడు, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి, చిత్తూరు పార్లమెంట్ కస్తూరి హేమవర్ధన్ నాయుడు, స్థానిక నాయకులు రుద్రప్ప నాయుడు, నిరంజన్ రెడ్డి అసోసియేషన్ గైడ్ బాలాజీ, తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచిత సంస్కృత బోధన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బాలకేంద్రాలను ఏర్పాటు చేసి గత ఏడు సంవత్సరాలుగా చిన్నారులకు సంస్కృత భాషపై ఉచిత బోధన అందిస్తున్నట్లు బాల కేంద్రం డెరెక్టర్ డాక్టర్ సీతారామ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది సైతం 5 నుంచి 15 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు శని, ఆదివారాలల్లో సాయంత్రం 5.30 నుంచి 7గంటలవరకు ఉచితంగా సంస్కృత భాషను నేర్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు సంస్కృత భాషను నేర్పించేందుకు ప్రొత్సహించాలని కోరారు. మరిన్ని వివరాలకు 8367476975, 9441316319 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## జర్నలిస్టులపై దాడులు జరపడం బాధాకరం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బంగారుపాలెంలో ఫోటో జర్నలిస్టు శివకుమార్ పై దాడి చేయడం బాధాకరమని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి కోరారు.గురువారం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఫౌండర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాలనుసారం, ఏపీ ఎమ్ ఎఫ్ కో- ఆర్డినేటర్ కల్లుపల్లి సురేందర్ రెడ్డి సూచనలతో తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి, ప్రధాన కార్యదర్శి తిరుపాల్, ఏపీఎమ్ ఎఫ్ కార్యవర్గం లక్ష్మీ కళ , సాయి, కల్యాణ్ లా అండ్ ఆర్డర్ అడిషనల్ రవి మనోహర్ ఆచారిని కలిసి తిరుపతి ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు కలసి వినతి పత్రం అందించారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే కఠిన చట్టాలను అమలుపరిచి భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను పెద్దలను గౌరవించడమే గురు పౌర్ణమి

**– బిజెపి రాష్ట్ర కార్య దర్శి కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వ్యాస మహా ముని పుట్టినరోజు రోజు గురువులను, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు అని బిజెపి నేత కోలా ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనధర్మానికి మూలపురుషులైన వేదవ్యాసుల వారిని స్మరించుకోవడానికి వచ్చినదే ఈ వ్యాస పౌర్ణమి. ఆయన గురువుగా వేదాలను ధర్మసూత్రాలను శిష్యులద్వారా వ్యాప్తి చేశారు కాబట్టి దీనికి గురుపౌర్ణమి అని తెలిపారు. నేడు గురు పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం శుకబ్రహ్మాసనంలో పూజ్యశ్రీ శ్రీ విద్యాస్వరూపానందగిరి స్వామిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సత్కరించి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి గ్రామం హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, తొట్టంబేడు మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, చందు రాయల్, సిద్దు రాయల్, కందాటి మునిరాజా, రాజనాల, బాలాజీ, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సజ్జా హరీష్, యువ మోర్చా ఉపాధ్యక్షులు రవి రాయల్, కుమార్, దొరబాబు, సోషల్ మీడియా కన్వీనర్ గిరిధర్ సాయి పాల్గొన్నారు.

## పూలతోటలో సిఐ దుకాణాల తనిఖీలు



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పూలతోట గ్రామంలోని దుకాణాల సముదాయ నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు పోలీసు సిబ్బందితో వెళ్లి మారక ద్రవ్యాల తనిఖీ నిర్వహించాడు. ఈ సందర్భంగా సీఐ దుకాణదారులతో మాట్లాడుతూ వ్యాపారంతో పాటు చాటుమాటుగా మత్తు కలిగించే మారకద్రవ్యాలను అమ్మకాలు చేయకూడదని దుకాణ యజమానులను హెచ్చరించారు. అదేవిధంగా సేఫ్టీ క్యాంపస్ ప్రోగ్రాంలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది.ప్రతి మనిషికి భద్రత అవసరమని, ప్రమాదాలు నివారించాలంటే రాష్ డ్రైవింగ్,మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ వంటివి చేసి ప్రాణాలు పోగొట్టుకోకూడదని సూచించారు. సీఐ తో పాటు ఎస్ఐ అజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వైకాపా మండల నూతన యూత్ వింగ్‌గా పవన్ కుమార్



**వి.కోట మేజర్ న్యూస్:** వి.కోట వై.యస్.ఆర్.సిపి కేంద్ర కార్యాలయం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వి.కోట మండల యూత్ వింగ్ అధ్యక్షుడుగా బుధవారం నియమించినందుకు సంతోషిస్తున్నాను. పార్టీకి నిరంతరం సేవలు చేస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన వారికి అధిష్టానం ఎప్పుడూ గుర్తిస్తుందని సంతోష వ్యక్తం చేశాడు.ఈ పదివి రావడానికి సహకరించిన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ,రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు, వి.కోట మండల పార్టీ అధ్యక్షుడు యం.పి.పి యువరాజుకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. నాపై ఇంత బాధ్యత పెట్టి నన్ను వి.కోట మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు నిరంతరం పార్టీకి కష్టపడి సేవలు అందిస్తానని అలోపేతానికి కృషి చేస్తూ మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడానికి సత్తి వంచన లేకుండా కష్టపడతానని తెలియజేశాడు.



# విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

**-ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమనికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్స్ ను ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చేయడమే మంత్రి నారా లోకేష్ ఆలోచన విధానమని తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి రూ.20,000లు ఎమ్మెల్యే బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీజీ విద్యలో ఆన్లైన్ కోర్సులను రద్దు చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పీజీ విద్యలో ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గురువారం ఎస్వీయూ వీసీ అప్పారావును కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆష మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఫీజులు పెంచడం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి దారుణంగా ఉంటే మరోవైపు ఉన్నత విద్యాధికారులు పీజీ విద్యార్థులను తాము చదివే చదువుతో సంబంధం లేని నాలుగు రకాల ఆన్లైన్ కోర్సులు స్వయం యాప్లో ఎంపిక చేసుకుని, ఒక్కొక్క కోర్స్ కు రూ.1000లు చొప్పున నాలుగు సబ్జెక్టులకు రూ.4000లు ఫీజు చెల్లించాలంటూ చెప్పడం దారుణమన్నారు. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న ఆన్లైన్ కోర్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎఐ నాయకులు నరసయ్య, గీత, పీడీఎస్ఓ నాయకులు స్రవంతి, దేవేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఎస్సై కౌన్సెలింగ్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె. నాగరాజు హెచ్చరించారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్‌కి పిలిచి ఎస్సై కె నాగరాజు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు.ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు,దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దాన్నారు. ఆటోలో ప్రయాణించే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానాకి కృషి చేయాలని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి జెడ్పిటిసి నన్ను, ప్రిస్కిల్లా పాల్గోన్నారు,ఈ సమావేశానికి ముఖ్యమైన శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచ్ లు పాల్గొన్నారు.గత సమావేశం నుండి నేటి వరకు మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కరుగా వచ్చి వివరించాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమీలరాణి, జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా,కొత్తూరు సర్పంచ్ సంచి కృష్ణయ్య,నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరియు జీలపాటూరు సర్పంచి శివకుమార్ పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# శ్రీ సస్వరూపానందగిరి స్వామి వారిని దర్శించుకున్న సామంచి శ్రీనివాస్



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి సందర్భంగా మండలం పరిధి లోని లలితా పీఠం వ్యవస్థాపకులు శ్రీ సస్వరూపానందగిరి స్వామి వారిని కలిసేందుకు భారతీయ జనతా పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుషోత్తం నాయుడు ఆహ్వానం మేరకు తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ శ్రీ సస్వరూపానందగిరి స్వామి వారిని శాలవతో సన్మానించి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, చంద్రగిరి నియోజకవర్గ నాయకులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళి, హేమాద్రి నాయుడు, వేణుగోపాల్ , ఓబులేష్, డి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో జర్నలిస్ట్‌పై దాడి అమానుషం : ఎంపి దగ్గుమళ్ళ

**- ఫోటో జర్నలిస్ట్ శివ కుమార్ ను పరామర్శించిన ఎంపి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఫోటో జర్నలిస్ట్ పై దాడి చేయడం అమానుషమైన చర్యని చిత్తూరు ఎంపీ దగ్గు మమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం పర్యటన నేపథ్యంలో దాడికి గురై తీవ్రంగా గాయపడి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ను గురువారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పరామర్శించారు. దాడి ఘటనకు సంబంధించిన వివరాలను శివకుమార్ ను అడిగి తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఫోటో జర్నలిస్ట్ కు అందుతున్న వైద్యసేవల గురించి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాత్రికేయుడు శివకుమార్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.., ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుందని భరోసానిచ్చారు. అదే సమయంలో శివకుమార్ పై దాడి పాల్పడ్డ వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునే విషయంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదన్నారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు చేపడుతుందని ఎంపీ తెలిపారు.

# మంగళం ట్రెండ్స్‌లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం..



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్,మంగళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) నందు గురువారం మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంగళం టిడిపి అధ్యక్షులు సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు జానకి, కమిటీ చైర్మన్ భాను తదితర నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 320 మంది తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరైనారు. తల్లిదండ్రులను ముఖ్య అతిథులను ఘనంగా కలర్ పార్టీ మరియు బ్యాండ్ పార్టీ వారిచే వ్యాయామసంచాకులు సాంబశివరావు,రూపలత ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.పాఠశాల ఆవరణం మొత్తం తోరణాలతో పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు కేశవల్ నాయుడు మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, వసుంధర,రామచంద్ర, శ్రీధర్,చంద్రశేఖర్,గోపీనాథ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో విజయవంతం చేశారు.

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం “ది 100”

**-జనసేన నేత ఆర్కాట్**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కు టుంబంతో సహా కలిసి చూసి ఆనందించదగ్గ చిత్రం “ది 100” అని జనసేన నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ చిత్రానికి సంబంధించిన పోస్టర్ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో జెమినీ టీవీలో వచ్చిన మొగలిరేకులు సీరియల్ లో ఆర్కే నాయుడుగా నటించిన ఆర్కే సాగర్ హీరోగా నటించిన చిత్రం “ది 100” అన్నారు. ఈ చిత్రాన్ని కెఆర్ఐఎ ఫిలిం కార్పొరేషన్, దమ్మ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రమని తెలిపారు.ఈ చిత్రానికి నిర్మాతలుగా రమేష్ కరుటూరి వెంకీ పుషాడపు, దర్శకుడిగా రాఘవ్ ఓంకార్ శశిధర్, సంగీత దర్శకుడిగా హర్షవర్ధన్ రామేశ్వర్ పనిచేయడం జరిగిందన్నారు. అనంతరం సినీ నటుడు సాంబోలు హరినాథ్ మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు చిన్న చిత్రాలను సైతం ఆదరించడం ద్వారా చిత్ర పరిశ్రమకు కూడా మేలు చేకూరుతుందన్నారు. సమావేశంలో సినీ నటుడు వేణుగోపాల్ రాజు,జనసేన నాయకులు భాసి కర్ల రఘు, గుండాల వేణు, సురేష్, శాంతి, సుమతి పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం మెగా పేరెంట్ టీచర్ 2.0 సమావేశం ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ సభ్యులకు, తల్లిదండ్రులకు గ్రామస్తులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరాదేవి , తేజోవతి, నాగరాజ, పాహిమ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన మంత్రి లోకేష్

**- ఎమ్మెల్యే పులివర్తి నాని**


**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా శాఖను మంత్రి నారా లోకేష్ తీసుకోవడం జరిగింది.విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన మంత్రి నారా లోకేష్ . విద్య వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రస్థానం లో నిలబెట్టాలని ముక్య ఉద్దేశం తో మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను తీసుకోవడం జరిగింది.కుప్పం బాదురు పాఠశాలలో 245 మంది విద్యార్థులు చదువుచుండగ 216 మందికి తల్లికి వందనం రావడం జరిగిందన్నారు. మిగిలిన వారికి అతి త్వరలోనే తల్లుల ఖాతాలో తల్లికి వందనం వస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రులకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేసిన ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు రామచంద్రపురం మండలం సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, కొర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,మాధవయ్య రాయల్, జెడి జగన్ రాయల్, కోటేశ్వర్ రెడ్డి, ధనుంజయులు రాయల్, కోటేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చెంబేడులో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాలు మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం కార్యక్రమంను విద్యాశాఖ కమిటీ చైర్మన్ పాలచూరు గిరి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మించల శంకరయ్య , స్థానిక ఎస్.ఐ కె.నాగరాజు హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లి తండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థుల యొక్క చదువులను ఉపాధ్యాయుల నడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తరచూ పాఠశాలకు వచ్చి పిల్లల యోగక్షేమాలు తెలుసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అలాగే దాతలను కలసి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు బాగా చదువుకునేలా ప్రోత్సహించాలనీ తెలియజేశారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంటి దగ్గర ప్రతి రోజు చదివించేలా వారికి సహకరించాలన్నారు.మధ్యాహ్న భోజనం పథకం మెనూ ప్రకారం సక్రమంగా ఉండాలని తెలియజేశారు.స్థానికు ఎస్సై కె. నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు పిల్లలలో నైతిక విలువలు బాగా ఉండేవని ప్రస్తుతం అవి తగ్గాయని తెలియజేస్తూ తమ పిల్లలు వ్యసనాలకు గురి కాకుండా వారినీ నిరంతరం గమనిస్తూ వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని 8,9, 10 వ తరగతి ఇంటర్ మీడియట్ విద్యార్థులను ప్రత్యేకంగా కలిసి చదువు పట్ల అవగాహన కలిగించి వ్యసనాలకు గురికాకుండా సూచనలను తెలియజేస్తూ, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వర రావు,స్థానిక నాయకులు మల్లి రెడ్డి,నాగార్జున, ముసిలిపేటి బాలాజీ పాల్గొన్నారు.

# తిరుమలలో వైభవంగా గురు పౌర్ణమి గరుడ సేవ





**తిరుమల, మేజర్‌న్యూస్:** వ్యాసపౌర్ణమి లేదా గురు పౌర్ణమిని పురస్కరించుకుని తిరుమలలో గురువారం రాత్రి గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. వాహన సేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



# మాజీ కౌన్సిలర్ యలమూరికి పలువురు నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత, మాజీ కౌన్సిలర్ యలమురి శ్రీనివాసరెడ్డికి నగరంలోని పలువురు ప్రముఖులు గురువారం ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యం కారణంగా బుధవారం చెన్నైలోని ఓ ప్రముఖ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న నగరంలోని ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి, దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి, పాలగిరి ప్రతాపరెడ్డితో పాటు నగరంలోని ప్రముఖ పార్టీలకు చెందిన నాయకులు, వ్యాపారవేత్తలు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంచి ఆత్మీయ వ్యక్తిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా

## ఎమ్మెల్యే థామస్



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు గురువారం ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట జిల్లా ఉన్నత పాఠశాలలో 7.5 లక్షల వ్యయంతో కూడిన నూతన కాంపౌండ్ వాల్ ను , కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు తొలి అడుగు పాఠశాల విద్యేనన్నారు పాఠశాలలో అన్ని రకాల అభివృద్ధికి తాను సహకరి స్తానన్నారు. అందరూ చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని పిల్లలకు ప్రేయర్ హాల్‌కు సంబంధించిన కూలింగ్ షీట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ప్రైవేట్ స్కూల్లో మాత్రమే ఈ పేరెంట్ మీటింగ్సనేవి జరిగేవని ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నమెంట్ స్కూల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు అనంతరం పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలో గెలు పొందిన వారికి బహుమతులను బహుకరించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంధంనేని జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు సూరి రెడ్డి యోగేశ్వర్ నాయుడు జీవన్ కుమార్ గురునాథం సతీష్ మండల విద్యాశాఖ అధికారులు అరుణాచలం రెడ్డి, సబర్మతి, స్కూల్ కమిటీ చైర్మన్ ప్రహల్లాదన్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధి లో జాతీయ రహదారి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ నందు దాదాపు 38168 మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం స్వచంధ్ర కార్పొరేషన్ టెండర్ ద్వారా జిగ్మా కంపెనీ లెగసీ వేస్ట్‌ను బయోమైనింగ్ పద్ధతి ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలించడం జరుగుతుంది. గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఎస్ విచ్చేసి సూళ్లూరుపేట పురపాలక సంఘ డంపింగ్ యార్డ్‌లో లెగసీవేస్ట్ నిర్వహణ పనులను రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి, ఇతర మండలస్థాయి అధికారులతో కలసి పరి శీలించారు. ఈ కార్యక్రమంలో కే.చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ లెగసీ వేస్ నిర్వహణ పనులు పురోగతిని కలెక్టర్‌కి నివేదించారు. ఈ కార్యక్రమంలో జిగ్మా కంపెనీ అధికారులు, తసిల్దార్ పి.గోపీనాథ్ రెడ్డి, ఆర్ఐ రాజగోపాల్, వీఆర్వోలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.









## సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు సాయి వ్రతం నిర్వహించారు. దాదాపు 80 దంపతులు పాల్గొన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారు పల్లకిపై ఊరేగితే భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతిరిచి మొక్కులు తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయలచెరువు లతా బాలాజీ, ఉపాధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కార్యదర్శి చంద్రరెడ్డి,ఉప కోశాధికారి గౌతమ్ రాజు, కోశాధికారి చిరంజీవి రెడ్డి, భక్తులు మహిళలు సర్పంచ్ ధనుంజయవర్మ గోపి భక్తులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాలలో మెడికల్ కోడింగ్ కోర్సు ప్రారంభం



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నర్సింగ్ కళాశాలలో నూతనంగా మెడికల్ కోడింగ్ కోర్సును గురువారం ప్రారంభం చేశారు. ఈ కోర్సు ఏర్పాటు చేయుటకు గాను భరత్ ఆంటోనీ విచ్చేసి కోర్సు యెక్క ప్రయోజనాలు వివరించారు. ఈ కోర్సులో చేరడానికి కుప్పం నర్సింగ్ కళాశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్ధికి మెడికల్ కోడింగ్ కోర్సు గురించి పూర్తి వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. థర్మిట్ కోర్ ఎందురు స్థాపన ద్వారా ఈ మెడికల్ కోడింగ్ విద్యా బోధనను ప్రారంబించారు. ఈ మెడికల్ కోడింగ్ కోర్సును ఎంఓయు కంపెనీ అధికారి భరత్ ఆంటోనీ, వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ లు కలిసి ఒప్పందం కుదుర్చుకున్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విమల తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో గురు పౌర్ణమి సందర్భంగా బాబాకు క్షీరాబిషేకం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పట్టణంలో బేరీ వీధిలో నుండు బాబా గుడి నందు గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబాకు క్షీరాబిషేకం చేయుటకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ. మహొత్తరమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు వచ్చిన భక్తులందరకు ప్రసాదాన్ని అందజేశారు, ఉదయం 11 గంటలకు సత్యనారాయణ వ్రతం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉభయదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం సాయంత్రం 6 గంటలకు పల్లకీలతోసాయిబాబా ను మాడవీధుల నందు మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు.



## మీడియా ఫొటో గ్రాఫర్‌పై దాడికి ఖండన



**నగరి, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యంలో బుధవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమంలో కవరేజ్ కోసం వెళ్ళిన చిత్తూరు చీఫ్ ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై వైసీపీ మొకలు దాడి చేశాయి ఈ దాడికి నిరసనగా నగరి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం నగరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది దోస్తులపై కఠినంగా చర్యలు తీసుకొని పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ ఆర్డీవో కార్యాలయంలో సూపర్డెంట్‌కు వినతి పత్రం అందించడం జరిగింది.

## ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ పై దాడి అమానుషం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్ బంగారుపాల్యం, పర్యటనలో మామిడి మార్కెట్ యార్డ్ వద్ద ఫోటోలు తీస్తుండగా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై వైసీపీ అల్లరిమూకల దాడి అమానుషమని కుప్పం ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో కుప్పం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు వేసుకుని ప్రింటింగ్, ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై దాడినీ ఖండిస్తూ గురువారం కడ ఆఫీసు నుండ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలు మాలవేసి నివాళు లర్పించారు.విధి నిర్వాహణలో భాగంగా జర్నలిస్టులు ఎక్కడ రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు జరిపినా వెళ్లి ఫోటోలు తీయడం, వార్తలు సేకరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. కుప్పం డిఎస్పి పార్థసారథికు జర్నలిస్టులు వినుత పత్రం అందజేశారు.




# ఎన్డీఏ పాలనలో రూ.లక్ష కోట్ల అవినీతి

**-జగన్ ఎందుకు వచ్చాడో వెళ్ళాడో తెలియదు**
**-కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** గత 11 ఏళ్ల బిజెపి,ఎన్డిఏ పాలనలో లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎం పి ఏ అసెట్స్ అవినీతి బిజెపి అని,ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన గొప్ప విజయాల్లో అతి గొప్ప విజయం అవినీతి అని ఎద్దేవా చేశారు. బ్యాంకింగ్ మినిస్ట్రీ దాదాపు 14.50 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.ఇందులో గుజరాతీలకు మాత్రమే రుణమాఫీ చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎన్పిఏ మాఫీలో 10 శాతం డబ్బు తీసుకున్నారని,లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందన్నారు.ఒక రైతుకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలంటే బ్యాంకులు ఒప్పుకోవు. ఒక నిరుద్యోగికి రుణం ఇవ్వాలంటే సవా లక్ష నిబంధనలు బ్యాంకులకు గుర్తు చేస్తాయి.అలాంటిది 14.50 లక్షల కోట్ల రూపాయలు ఎన్పీఏలు మాఫీ చేసి కోటీశ్వరులకు బిజెపి ప్రభుత్వం అండగా నిలిచిందని మండిపడ్డారు.చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనకు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎందుకు వచ్చాడు? ఎందుకు వెళ్ళాడు? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిందన్నారు.జగన్ వస్తే మామిడి రైతులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇచ్చి వెళ్తాడని తాను అనుకున్నానని, అయితే అవేమీ లేకుండా ఉత్త మాటలు చెప్పి జనాలను మభ్యపెట్టి జగన్ వెళ్ళాడని గేలిచేశారు.కేవలం అతను తన బల ప్రదర్శనకు వచ్చాడే తప్ప ..రైతుల పరామర్శకు మాత్రం కాదన్నారు.వైసిపి కార్యకర్తలు ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం తగదని,దీనిని కాంగ్రెస్ పార్టీ తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దాడికి పాల్పడిన వారిపై జిల్లా ఎస్పీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్,రవి,మించల తేజోవతి,ముని శోభ,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం మామిడి రైతులను మోసం చేస్తోంది

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర జిల్లా, మండల స్థాయిలో మహాసభలు నిర్వహణ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం 11 గంటలకు శ్రీకాళహస్తి మార్కెట్ యాడ్ లో సివిల్ సప్లయ్ శాఖ మహాసభ అయ్యప్ప అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాసభలు ద్వారా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చెయ్యడానికి క్షేత్రస్థాయిలో ఆరోగ్య కరమైన కొత్త సభ్యత్వాలు నమోదు చేసి పాత సభ్యులకు పదోన్నతులు కల్పించాలన్నారు..ఈ సందర్భంగా ప్రతి చోట వంద జెండాలు, వంద చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలహీనపడడం వల్ల మతోన్మాదం పెరుగుతోందన్నారు. టెర్రరిజం, రౌడీయిజం, ల్యాండ్ మాఫియా,ఇసుక మాఫియా వంటి అరాచక శక్తులు పెరిగిపోతు న్నారని అన్నారు. కొండలు, గుట్టలు తవ్వి పక్క రాష్ట్రాలుకు తరలించేస్తు న్నారన్నారు. అంటే వైకాపా ప్రభుత్వ హయాంలో దోపిడీకి పాల్పడిన వారే కూటమి అధికారంలోకి వచ్చాక కూటమి కండువా వేసుకుని అక్రమాలకు తెరలేపారని అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వారికి సహకరిస్తుండడం అవినీతి, అక్రమాలు ప్రోత్సహించడం కాదా అన్నారు. కూటమి ప్రభుత్వానికి వెంటనే స్పందించి స్మార్ట్ మీటర్లు ఆపుతాలు చేయాలని పిలుపునిచ్చారు ప్రధానంగా కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గుజ్జు పరిశ్రమ యజమానులు సిండికేట్ అయ్యి తక్కువ ధరలకు కొంటుంటే ప్రభుత్వం 4 రూపాయిలు ఇస్తాంలే అని కంటితుడువు ప్రకటనలు చేసి రైతులను మోసం చేయడం దుర్మార్గం అన్నారు. మామిడి తక్కువ ధరలకు కొన్న పరిశ్రమ యజమానులు జ్యూస్ తక్కువ ధరలకు విక్రయిస్తారా అని ప్రశ్నించారు. విద్యుత్ విషయం లో అంతర్జాతీయ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు.ఇక్కడి విద్యుత్ వ్యవహారం న్యూయార్క్ లో 27 వేల లక్షలు డాలర్లు ఆదాని ద్వారా అప్పటి ముఖ్యమంత్రికి చేరిందని అన్నారు. అదే విషయమై కోర్టులో ప్రూవ్ అయితే శిక్షలు పడలేక పోగా లంచాలు వెనక్కి రాలేదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో విస్తరణలో పోరాటాలు ఫలితంగా వేలాది మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ భూములు పంపిణీ కార్యక్రమం చేసి కాలనీలో నిర్మించడం వల్ల శ్రీకాళహస్తి విస్తరణ జరిగిందని చెప్పారు. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మార్కెట్ యార్డ్ లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య నగర కార్యదర్శి గోపి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



### రోడ్లమీద బర్త్ డే పార్టీలు, టపాసులు కాలిస్తే

# క్రిమినల్ కేసులు పెడతాం... రూరల్ సీఐ చిన్న గోవిందు

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రహదారులపై ఎవరైనా బర్తడే పార్టీలు నిర్వహించినా, టపాసులు పేల్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తిరుపతి రూరల్ మండల సిఐ చిన్న గోవిందు తెలిపారు. రెండు నెలల క్రితం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శానప్పకాలనీలో నివాసముండే తులసి తన స్నేహితులతో కలిసి రోడ్డు మధ్యలో బర్తడే పార్టీ చేసుకోవడంతో పాటు టపాసులు కాల్చడం వల్ల స్థానికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగించారు. బర్తడే పార్టీని తులసి అతని స్నేహితులు వీడియో తీసి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేయడం జరిగింది. దీంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రూరల్ సీఐ చిన్న గోవిందు స్పందించి




వెంటనే రోడ్డు మీద పార్టీ చేసుకున్న వారి వివరాలను సేకరించి ఏడుగురు వ్యక్తులను అదుపులకు తీసుకోవడం జరిగింది. వారికి కౌన్సెలింగ్ నిర్వహించి మొదటి తప్పుగా భావించి వారి నుండి అడ్రస్సు ఫోన్ నెంబర్లు, పూర్తి వివరాలను తీసుకొని ఇలాంటివి భవిష్యత్తులో పునరాగం కాకుండా చూడాలని సీఐ చిన్న గోవిందు సూచించారు.



## టి.చిట్టిబాబు కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యేలు పులివర్తి నాని

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రాపురం మండలం పరమాల హరిజనవాడ గ్రామానికి చెందిన టి.చిట్టిబాబు కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని . స్థానిక నాయకులతో కలిసి టి.చిట్టిబాబు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని . ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, నరసింహారెడ్డి, కొరహరి ప్రసాద్ నాయుడు, జెడి జగన్ రాయల్ , కోటేశ్వర్ రెడ్డి,ధనంజయలు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాధవయ్య రాయల్, ఎస్సీ నాయకులు చిరంజీవి, మధు, రవి, హరి ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పండుగ రోజున అభిమాన హీరోకి గంగమ్మ ప్రసాదాలు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి పురస్కరించుకుని తన అభిమాన హీరోకి బోయకొండ గంగమ్మ ప్రసాదాలు అందించారు. చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పరికి దొనకు చెందిన తాతయ్య తన అభిమాన హీరో మంచు మోహన్ బాబు కు శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ప్రసాదాలను అందించాడు. తిరుపతి సమీపంలో గల ఎంబీయూ యూనివర్సిటీ నందు నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలకు తాతయ్యకు ఆహ్వానం అందింది. దీంతో తన అభిమాన హీరో అయిన మోహన్ బాబుకు అమ్మవారి ప్రసాదాలు అందించడంతో ఆయన మహా ప్రసాదంగా స్వీకరించాడు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

## చెంగాళ్ళమ్మ ఆలయంలో చండీయాగం

### ఉభయకర్తలుగా కొండేపాటి గంగా ప్రసాద్ కోమలి దంపతులు

**సూళ్లూరుపేట రూరల్ మేజర్ న్యూస్:** కాళ్లంగి నది ఒడ్డున వెలసి ఉన్న తెలుగు తమిళ ఆరాధ్య దైవం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు గురువారం ఆషాడమాసం గురుపౌర్ణమి సందర్భముగా చండీయాగాన్ని నిర్వహించారు ఈ చండియాగానికి ఉభయకర్తలుగా ప్రముఖ పారిశ్రామికవేత కొండేపాటి గంగా ప్రసాద్, కోమలి దంపతులు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి చండీయాగం అత్యంత వైభవముగా నిర్వహించి అనంతరం శ్రీ అమ్మవారికి 108 కలిశములతో అభిషేకం చేయుట జరిగినది. అనంతరం దేవస్థానము నందు నూతనంగా ఏర్పాటు చేసిన టిక్కెట్ కౌంటర్ ను ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి బి.ప్రసన్నలక్ష్మీ ప్రారంభిచుట జరిగినది. ఈ కార్యక్రమములో తానంకి ననాజీ , సూళ్ళూరుపేట, శాసన సభ్యులు నెలవల విజయశ్రీ , నెలవల సుబ్రమణ్యం , తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీజేసిలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇలాంటి సమావేశం వలన,తల్లిదండ్రులు అధ్యాపకుల మధ్య అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు.వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి యొక్క నైపుణ్యాలను అర్థం చేసుకోవడానికి ఎంతో దోహదపడుతుందని,పవిత్ర గురుపౌర్ణమి నాడు నిర్వహిస్తున్న ఈ సమావేశం వలన గురువులపట్ల విద్యార్థుల్లో మరింత గౌరవం పెరుగుతుందని తెలిపారు.మాదక ద్రవ్యాలను దూరంగా ఉండాలని, ఉజ్వల భవిషత్తును తీర్చి దిద్దుకోవాలని తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం,సమాజ అభివృద్ధి కోసం బాధ్యతతో నడుచుకుంటామని,దేశ నిర్మాణంలో భాగాస్వాములౌతామని తల్లిత్దండ్రులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి, శ్రీ గోవిందరాజ స్వామి డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డా:ఎల్. ఆర్.మోహన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ప్రస్తుత తరుణంలో సమాజంలో ఎంతో అవసరమన్నారు.కళాశాలలోని ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశం ద్వారా విద్యార్థి ప్రవర్తన, భోదన భోదనేతర అంశాల్లో వారి పురోభివృద్దిని తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అతిధిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి, సప్తగిరి గ్రామీణ బ్యాంకు పూర్వ మేనేజర్,బి.బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రవర్తనను ప్రోత్సహించడానికి ఉపాధ్యాయులకు ఒక కీలకమైన అవకాశం ఇలాంటి సమావేశం ద్వారా లభిస్తుందని,విద్యార్థులకు



విద్యా, ప్రవర్తనా సవాళ్ల సందర్భాలలో అధ్యాపకులతో ముఖాముఖి సమావేశంతో పిల్లల భవిష్యత్తును సానుకూలంగా తీర్చి దిద్దవచ్చని తెలిపారు. డా.ఎన్.శ్రీనాథ్,పూర్వ విద్యార్థి,మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థులు అనేక అంశాల్లో నైపుణ్యత సాదించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని అందుకు తల్లి తండ్రుల ప్రోత్సాహకం ఎంతో అవసరమని ఆకాంక్షించారు.అనంతరం తల్లికి వందనంలో భాగంగా తల్లిదండ్రుల పాదాలకు విద్యార్థులు పుష్పాలతో వందనం అర్పించారు.విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను అందించి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వివిధ పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందచేసారు.కోలా కృష్ణ కిశోర్, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి సమక్షంలో 'అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.గంగాధర్ రావు,డా. సి.ఎల్.చెన్నా రెడ్డి, వార్డెన్ సి.శ్రీనివాసుల నాయుడు,డిప్యూటీ వార్డెన్,ఎస్.సోమశేఖర్, డా.వెంకట రమణమ్మ, డా.సి.వాసుదేవులు నాయుడు,డా.వి.ప్రసన్నలక్ష్మీ, డా. పి. ప్రసాద్, వై.చిన్ని కేశవులు,వై.మహేశ్వ రయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజోత్సవం

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్ :** వ్యాస పౌర్ణమి గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని తిరుచానూరు సమీపం నందనవనం దత్తాత్రేయపురం లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం ఉదయం ఆలయ వ్యవస్థాపకులు ఆచార్య కందమూరు శేషయ్య ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా దత్తాత్రేయ స్వామికి శాస్త్రోక్తంగా అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దత్త పద్మ నిలయం ప్రారంభించి భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు శేషయ్య మాట్లాడుతూ ప్రతిరోజు పూజా కైంకేర్యాలు, నవగ్రహ పూజలు, జపాలు నక్షత్ర శాంతి నిత్య హెూమాలు, రుద్రాభిషేకం నామకరణం గృహప్రవేశం వివాహ ముహూర్తములు అన్నప్రాసన తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం సుబ్రహ్మణ్య స్వామికి గురువారం దత్తాత్రేయ స్వామికి అభిషేకములు శాస్త్రోక్తంగా జరుగుతాయి అన్నారు. కావున భక్తులు విరివిగా హాజరై పూజలో పాల్గొనాలని ఆయన కోరారు.

## వైభవంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలో మెగా బ్యాలెన్స్ టీచర్ సమావేశాలు వైభవంగా జరిగాయి. శెట్టిపేట పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకల చిన్నేపల్లిలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి నాయకురాలు విజయలక్ష్మి, ప్రదీప్ రాజు హాజరై ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర సామాగ్రి మొదలైన వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేయస్తూ, తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పాఠశాలను తరచూ సంప్రదిస్తూ విద్యార్థుల నమోదు, హాజరు పెంచుటలో మరియు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరడం జరిగినది. ఎస్ టి యు చౌడేపల్లి అధ్యక్షులు లింగమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరడం జరిగినది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, పురుషులకు తాడు లాగుట ఆటలను నిర్వహించి , అందరూ కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న సహపంక్తి భోజనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల దాత, టిడిపి నాయకులు నారాయణ రాజు పరిశీలకులు మణి పాఠశాల ఉపాధ్యాయులు లింగమూర్తి, గోవిందు, మోహన్, రామకృష్ణ, విజయశ్రీ, మనోహర రాణి, చంద్రశేఖర్, నాగముణి కృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో మెగా తల్లిదండ్రుల సమావేశం

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో గురువారం నాడు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను గుర్తిస్తూ, వారితో నేరుగా ముఖాముఖి సంభాషించే ఈ సమావేశం విజయవంతంగా సాగింది. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేస్తున్నారని సమావేశంలో జూనియర్ ఇంటర్ బాలికల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం చంద్రగిరి మండలంలో మెగా పేరెంట్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి,భాస్కర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులు, క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. టీచింగ్ సిబ్బంది,పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొనడంతో పాటు, విద్యార్థుల ప్రదర్శనలతో సమావేశం మరింత ఉత్సాహభరితంగా సాగింది. ఇలాంటి సమావేశాలు తరచూ నిర్వహించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకం




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించనున్నట్లు వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. గురువారం చవట గుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెగా పేరెంట్స్–టీచర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. అనంతరం ఎస్సై వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు, భద్రతకు సంబంధించిన విషయాలను గురించి వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పిల్లల్లో మానవీయ విలువలు పెంపుకు కృషి చేయాలి

**సత్యవేడు మేజర్ న్యూస్:** విద్యార్థులలో మానవీయ విలువల పెంపుదలకు సంబంధిత బోధన సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఉందని తిరుపతి జిల్లా సత్యవేడు డిగ్రీ కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్ అన్నారు. గురువారం గురు పూర్ణిమ ను పురస్కరించుకొని స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో పిల్లల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రధాన ఆచార్యులు సత్యనారాయణ అధ్యక్షతన స్కూల్ చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యాపకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మానవీయ విలువలు తగ్గిపోతుండడం ఆందోళనకరమన్నారు. అందువల్ల విద్యార్థి దశ నుంచే మానవీయ విలువలను ఉపాధ్యాయులనేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా పిల్లలతల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకోవడం వల్ల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మధ్య సత్సంబంధాలు ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశానికి బాలుర గురుకుల పాఠశాల ఏటీపీ హరి, ఉపాధ్యాయులు నాగార్జున,మల్లికార్జున,సురేష్,కావేరి,భవాని,భాస్కర్,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి : విప్ డాక్టర్ థామస్, ఎంపీ దగ్గుమళ్ళ

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి గ్రామంలో గురువారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు ఎమ్మెల్యే తామస్ ప్రారంభించారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో ఏ ఏ సంక్షేమ పథకాలు వచ్చాయి అని ప్రతి ఇంటి వద్ద గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఎంపీ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాల రైతు సంక్షేమం వంటి అనేక కార్యక్రమాలను తెలుగుదేశ ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు ఇంకా మీ ఊరికి కావలసిన సౌకర్యాలు చెబితే త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు త్వరలోనే ఉచిత బస్సు పథకాన్ని కూడా ప్రారంభిస్తారని తెలిపారు . తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు మాజీ సర్పంచ్ దీప



వరదరాజులు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అరుణ, ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాజీ ఎంపిటిసి మోహన్ మురళి, కిసాన్ చంద్, మునివర్ధన్ నాయుడు బాలాజీ నాయుడు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పైనేని మురళి, కే యం రవి, కటిక పల్లి బాబు నాయుడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ మన్నూరు సుగుణమ్మ పాల్గొన్నారు. డాక్టర్ సుందర వరదన, ప్రశాంత రాజు, దలవాయి గురప్ప, ప్రధానోపాధ్యాయులు సి.భారతి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్" ప్రోగ్రాం ప్రవేశపెట్టిందన్నారు. దీని వలన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు గణనీయంగా పెరుగుతాయన్నారు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు తీసుకు రావడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చాలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు, తండ్రులకు షాట్ పుట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. వివిధ పోటీలలో తల్లికి వందనం వ్యాసరచన పోటీల విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయులు మల్లీశ్వరి, ఎన్సిసి, తెలుగు భారతి బహుమతి అందచేశారు. సిద్ధమ్మ సుజాత కుమారి, ఎస్ఎంసి చైర్మన్ రేవతి విద్యార్థుల స్థాయిని పాఠశాల పురోగతిని పరిశీలించారు.

## విద్యార్థులు భావితరాలకు ఆదర్శం కావాలి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి హాజరయ్యారు. శ్రీకాళహస్తి పట్టణం పానగల్ నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థి నేనని గురువులు పట్ల భక్తిశ్రద్ధలతో విద్యను అభ్యసించాలని అదేవిధంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుమూర్తి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సురేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ ప్రచార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామసాని యశోద రెడ్డి



**పెనుమూరు మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామసాని యశోద రెడ్డి నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం నుండి నియామ కౌత్రాలు జరిగాయి. సందర్భంగా ఆమె గురువారం విలేకరులతో కామసాని యశోదరెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రారంభం నుంచి గంగాదరనెల్లూరు నియోజకవర్గం మహిళా విభాగం అద్యక్షురాలిగా ఉన్నారు. వైసీపీ నుండి వరుసగా రెండు సార్లు సాతంబాకం ఎంపీటీసి గా గెలిచారు. ఇప్పుడు వైసీపీ ప్రచారకమిటీ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమితులు కావడం జరిగింది. తన కష్టాన్ని గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి, తనకు జిల్లా స్థాయి పదవి రావడానికి సహకరించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డికి, మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జి కృపాలక్ష్మికి ఆమె కృత్ఞతలు తెలిపారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండలము కోటూరు గ్రామంలో గల ఎంపీయుపి స్కూల్ కోటూరు నందు ఈరోజు ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు టిడిపి నాయకులు గౌరవనీయులు పూల చంద్రమౌళి గారు పాల్గొన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలను పౌష్టికాహారాన్ని అందిస్తూ తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000 రూపాయలను ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తమ తల్లిదండ్రుల ఖాతాలో జమ చేసిందని గతంలో కోటూరు పాఠశాలలో కేవలం నలుగురు ఉపాధ్యాయులు ఉంటే ఈ రోజు 9 మంది ఉపాధ్యాయులు ఇక్కడికి వచ్చారని ఉపాధ్యాయుల కొరత లేనందువలన ప్రతి ఒక్కరూ ఆలోచించి అందరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆకాంక్షించారు. కాలుష్యం పెరిగిపోతున్న నేటి తరుణాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రతి ఒక్క విద్యార్థికి ఒకటి నుంచి రెండు మొక్కలు పంపిణీ చేసిందని నేడు కాలుష్యాన్ని నివారించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు బత్తలాపురం మురళి ప్రసంగిస్తూ ప్రభుత్వం కల్పించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులందరికీ పూల చంద్రమౌళి గారు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులతోపాటు సహపంక్తి భోజనాలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుబహాన్ ,బాల్ రెడ్డి ,అశ్రఫ్ అలీ పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ మొబీనా పాల్గొన్నారు.



# జపాన్ టోక్యో "మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్స్ పో" లో మెరిసిన శ్రీసిటీ




**సత్యవేడు మేజర్ న్యూస్:** దేశంలోని ప్రముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ, జపాన్‌లోని టోక్యోలో జరిగిన మ్యానుఫ్యాక్చరింగ్ వరల్డ్-2025" లో పాల్గొని, ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. జూలై 9 నుండి 11 వరకు జపాన్‌లోని మకుహారి మెస్సేలో జరిగే ఈ కార్యక్రమం ఆసియాలోనే అతిపెద్ద తయారీ వాణిజ్య ప్రదర్శన కాగా, 75,000 కంటే ఎక్కువ మంది పరిశ్రమ నిపుణులు ఇందులో పాల్గొంటారని అంచనా. జపాన్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ (37వ ఎడిషన్) లో ఐటీ సొల్యూషన్స్, మెకానికల్ కాంపోనెంట్స్, మెడికల్ డివైసెస్, సంకలిత తయారీ, సైబర్ సెక్యూరిటీ, స్మార్ట్ మెయింటెనెన్స్ తదితర విభాగాల పది ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తయారీ రంగానికి ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా శ్రీసిటీ ఖ్యాతిని బలోపేతం చేస్తూ వివరణాత్మకంగా తయారు చేసిన మార్కెటింగ్ వీడియోలను శ్రీసిటీ మార్కెటింగ్ బృందం ఇందులో ప్రదర్శించింది. దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా మరియు పలు ప్రత్యేకతలను హైలైట్ చేస్తూ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ అందరి దృష్టిని ఆకర్షించింది. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను శ్రీసిటీ మార్కెటింగ్ అధికారులు గోపి కృష్ణ, కె.బాలాజీ, జపాన్ మాజీ రాయబారి శ్రీసిటీ సలహాదారు మసనోరి నకానో సందర్శకులకు వివరించారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దీనిపై స్పందిస్తూ,శ్రీసిటీ ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం ద్వారా ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశ తయారీ రంగ అభివృద్ధికి దోహదపడడంలో తమ నిరంతర కృషిని స్పష్టం చేస్తుంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా శిక్షణలు : తుడా చైర్మన్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** అన్ని ప్రభుత్వ పాఠశాలలలో క్రీడలను ప్రారంభించి విద్యార్థులలో విద్యుతో పాటు క్రీడారంగంలో రాణించేందుకు కృషి చేస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. కొర్లగుంట లోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ గురువారం మెగా పేరెంట్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పొశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13000 జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తెలివితేటలను పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాలలో చెస్ క్రీడ పై శిక్షణ ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని తాను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వివరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు తుడా తోపాటు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్రన్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పాఠశాల చైర్మన్ వాణి, ఇన్చార్జి చైర్మన్ రహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ చంద్ర కాళీ హెూమం



**రామచంద్రపురం మేజర్‌న్యూస్** పరమ పూజ్య శ్రీ స్వామి వారు మరియు పూజ్య మాతాజీ వారి ఆధ్వర్యంలో తిరుపతి రాయల చెరువు లో వెలసిన శ్రీ శక్తి పీఠం మహా క్షేత్రంలో ఆషాఢ పౌర్ణమి - గురు పౌర్ణమి సందర్భంగా 500 కేజీల బియ్యము వండి అన్న కూటోత్సవం నిర్వహించారు. అనంతరం ఈ ప్రసాదాన్ని భక్తులకు పంచి పెట్టడం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామాల వాళ్లకు తిరుపతి నగరంలోని అనాధ ఆశ్రమాలు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద వితరణ చేయడం జరిగినది అనంతరం శ్రీ చంద్ర కాళీ హెూమం నిర్వహించారు. శ్రీ శక్తి పీఠ మహాక్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది

# వెండి హారతి సెట్ వితరణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామి వారికి శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మి వెండి హారతి సెట్ ను శుక్రవారం వితరణగా అందజేశారు. హారతి సెట్ ను ఆమె ఆలయ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డికి స్వయంగా అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు ఆమెకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో శేష వస్త్రం స్వామి చిత్రపటంతో వేద పండితులు ఆశీర్వాదం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, సీమ, రూపాదేవి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలా పీటీఎం నిర్వహణ

**- ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మరియు ఎమ్మెల్యే కురుగొండ్ల**



**వెంకటగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ క్రమంలోనే మోడల్ స్కూల్ నందు జరిగిన పేరెంట్స్ మీటింగ్ 2.0 లో స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫోటో బూత్ ని తిలకించి ఎమ్మెల్యే కురుగొండ్ల,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఫోటోలు దిగారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి పాఠాలు ఎలా చెబుతున్నారని అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం ద్వారా తల్లులకు నగదు వారి ఖాతాలో జమైన వివరాలతో పాటు, మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరుని విద్యార్థినీ విద్యార్థులు సాధించిన మార్కుల వివరాల గురించి ఎమ్మెల్యే కురుగొండ్ల, కలెక్టర్ వెంకటేశ్వర్ లు పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టగ్ ఆఫ్ వార్,మ్యూజికల్ చైర్స్ పోటీలలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కురుగొండ్ల ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా గోవర్ధన్ యాదవ్



**రామచంద్రపురం మేజర్ న్యూస్** వైఎస్ఆర్సీపి ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్ ను నియమిస్తూ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది .ఈ సందర్భంగా రామచంద్రపురం లో గోవర్ధన్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నన్ను బీసీ సెల్ కార్యదర్శిగా నియమించిన నియమించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులదే కీలకపాత్ర

**- ఉపాధ్యాయుల తల్లితండ్రుల పరిచయాలతోనే విద్యార్థుల భవిష్యత్తుకు సోపానం**



**పెనుమూరు, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఆధ్వర్యంలో తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పరిచయాలు బాగుంటే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అందుకే తల్లిదండ్రులకు ఎన్ని పనులు ఉన్నా పాఠశాలకు వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు సార్ అని అడిగితే మీ పిల్లలు లోటుపాట్లు తెలియజేస్తారనీ అప్పుడే మీ పిల్లలు గురించి తెలుసుకుని ఇంటి వద్ద ఎలా చదివించాలి అర్థం అవుతుంది. అప్పుడే పిల్లలు బాగుపడతారని ఆయన అన్నారు. అనంతరం పెనుమూరు తాసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గురువును పూజిస్తే దేవుడిని పూజించినట్లేనని ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు గౌరవంతో ఉండాలని అప్పుడే పిల్లలకు చదువు బాగుంటుంది అని మంచి నడవడిక వస్తుందని ఆయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి అలవాట్ల గురించి మంచి గుణాలు గురించి ఉపయోగాలు చెప్తారని అలాగే చెడు అలవాట్లు చెడు వ్యసనాల గురించి నష్టాలు చెప్తారని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి విద్యార్థి తమ నివాసాల వద్ద ఒక మొక్కలు నాటి వాటిని పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 భాస్కర్ నాయుడు, ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు, పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యారాలు యామిని, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు, దేశం పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయిబాబాను దర్శించుకున్న కంచర్ల శ్రీకాంత్

## - శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ పి రోడ్డులో నెలకొన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 5-15 గంటలకు కాగడ హారతి, 6 నుండి 8 గంటల వరకు సాయినాథుడికి భక్తులచే 108 కలశాలతో పంచామృత అభిషేకములు, అలంకరణ, అష్టోత్తర శతనామావళి, హారతి, దర్శనములు, 9-30 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు, మధ్యాహ్నం 12-30 గంటలకు మధ్యాహ్న హారతి, నైవేద్యం, తీర్థప్రసాద వితరణ, 1-00 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. విశేషమైన పూజ, భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి అంటే...అష్టాదశ పురాణాలూ రచించి మానవాళికి అందించిన వేదం వ్యాసుని జన్మదినం ఆషాఢ శుద్ధ పౌర్ణమి. ఆది గురువైన వేదవ్యాసుని జన్మ దినాన్ని మనం గురు పూర్ణిమగా జరుపుకుంటాం. గురు పూర్ణిమనే వ్యాస పౌర్ణమి అని కూడా అంటారు. నాలుగు వేదాలలో, మహాభారతంలో కూడా ఈ వ్యాస పౌర్ణమి ప్రస్తావన ఉంది. సాధారణంగా హిందూ సంప్రదాయం ప్రకారం గురుపూర్ణిమ రోజు విశేషంగా గంగానది స్నానాలు చేస్తుంటారు. ఉత్తర భారతంలో గురు పూర్ణిమ నుంచి శ్రావణ మాసం ప్రారంభమవుతుంది. ఉత్తర భారత సంప్రదాయం ప్రకారం శ్రావణమాసం శివారాధనకు శ్రేష్టమైనది. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంఆర్ సురేష్ పాల్గొన్నారు.



## జెండర్ ఎంపవర్మెంట్ పై వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో పీఎం ఉషా స్కీమ్లో భాగంగా గురువారం జెండర్ ఇంక్లూజీవ్ ఎంపవర్మెంట్ ఇనిషియేటీవ్ అనే అంశంపై కళాశాలల ప్రిన్సిపలల్స్ కు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ రామమోహన్ రావు, రుసా కాలేజియేట్ ఎడ్యుకేషన్ అండ్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ భరత్ గుప్తా ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ పీఎం ఉష స్కీమ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్సిటీ లకు కోట్ల రూపాయలు నిధులు రావడం శుభపరిణామమన్నారు. నిధులను సరైన పద్ధతిలో ఉపయోగించి యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడపడం అధికారులు, అధ్యాపకుల బాధ్యత అని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ లక్ష్యాల సాధన సాధ్యమన్నారు. మహిళా సాధికారత, జీవనోపాధి పెంపొందించడమే రూసా లక్ష్యమని అందుకోసం మహిళలను ప్రోత్సహించేందుకు అనేక రకాల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ పీఎం ఉష ద్వారా రూ.100 కోట్లు మహిళా యూనివర్సిటీకి రావడం చాలా సంతోషమని, ఇన్స్టిట్యూషనల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా పరిసరప్రాంత మహిళల అవసరాలకు తగిన విధంగా ట్రైనింగ్ ఇచ్చి సాధికారిత వైపు ప్రోత్సహించడం అవసరమన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ ఏఎస్ఏపీ సీఎండీ డాక్టర్ ఉష, అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ తులసి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజిని, పలు కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** అలిపిరి, జూపార్క్ రోడ్డులోని ఉదయ మానిక్యం మహాత్మా జ్యోతి బాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టుకు గెస్ట్ ఫ్యాకల్టీ కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కే రేష్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 19వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9000783185 నంబర్ నందు సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవర్చుకోవాలి..

## - రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** విద్యార్థులు చిన్నప్పటినుండే చదువుతోపాటు క్రీడలను అలవర్చుకోవాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విద్యార్థులకు సూచించారు. గురువారం ముత్యాల రెడ్డి పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను ఎంతసేపు చదవమని చెప్పకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా చూడాలన్నారు. విద్యార్థులు గురువుల పట్ల గౌరభావంతో పాటు భక్తి భావం కలిగి ఉండాలని అప్పుడే విద్యార్థులకు చదువు వంట పడుతుందని పేర్కొన్నారు. హైస్కూల్లో విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పరచాలని, మధ్యాహ్న భోజన పథకంలో మంచి నాణ్యత కలిగి ఉండాలన్నారు. పిల్లలకు తాగేందుకు అవసరమైన తాగునీరు మినరల్ వాటర్ తో పాటు మరుగుదొడ్లు పరిశుభ్రముగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బడులకు కావలసిన వసతులను సమకూరుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ల ప్రోత్సాహంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ను నెంబర్ వన్ గా తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. హైస్కూల్ లోని మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు.

### చంద్రగిరిలో శరవేగంగా క్రీడా వికాస్ కేంద్రం

# (ఇండోర్ స్టేడియం) పనులు...!

### ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, విద్యార్థులు..

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ. 1.53 కోట్లతో మంజూరైన క్రీడా వికాస్ కేంద్రం (ఇండోర్ స్టేడియం) పునఃనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనుల పురోగతి పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ క్రీడా వికాస్ కేంద్రం నిర్మాణం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఊపందుకుంది. భూమిపూజతో పనులు ప్రారంభం కాగా, ప్రస్తుతం నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. అధునాతన ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే యువ క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుందని, చంద్రగిరి క్రీడా రంగంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నందీశ్వర స్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** గురుపౌర్ణమిని పురస్కరించుకొని చవట గుంట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆవు దేవర నందీశ్వరాలయంలో గురువారం నందీశ్వర స్వామికి అభిషేక పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రవి శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చౌడేపల్లిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు !



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే విశేష అభిషేకము, కాకడ హారతి , అనంతరం భక్తుల నుంచి సాయిబాబా పాలాభిషేకం స్వీకరించారు. ఆలయంలో గల షిరిడి సాయిబాబా విగ్రహానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వీటితోపాటు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో దివ్యాంగ సుందరంగా అలంకరించారు. శిరిడి సాయిబాబా విగ్రహ దాత బోయకొండ మాజీ చైర్మన్ ఎస్ కే వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి రతీదేవి, కుమారుడు రాజశేఖర్ రెడ్డి, కోడలు స్నేహ రెడ్డి, మనువడు హరి రుద్రంశ రెడ్డిలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా వారి ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వీటితోపాటు ఆలయంలో ఆలయం ముందు నిర్వహించిన అలంకరణలు ఆయనచే నిర్వహించబడ్డాయి. సాయంత్రం షిరిడి సాయిబాబా విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పట్టణం తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గురువులకు పాదాభివందనం - బిజెపి నేత డాక్టర్ చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి సందర్భంగా గురువులను బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ నమస్కరించి పాదాభివందనం చేశారు. శ్రీకాళహస్తి గురుపూజోత్సవం సందర్భంగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు పాలేటి వెంకటేశ్వరరావు, భానుమతి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా నూతన వస్త్రాలు, పండ్లును ఇచ్చి పుష్పమాలను వేసి గురువులుచే ఆశీర్వచనాలు పొందారు, శ్రీకాళహస్తి శ్రీ శుకబ్రహ్మ ఆశ్రమం పీఠదీపతులు ఆధ్యాత్మిక గురువులు శ్రీవిద్య స్వరూపానందగిరి స్వామి దర్శించుకుని వారిని సత్కరించి వారి ఆశీస్సులు పొందారు.





## వైభవంగా ప్రారంభమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు వార్షిక మహాభారత ఉత్సవాలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలంలోని సి రామాపురంలో గల శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు వార్షిక మహా భారత ఉత్సవాలను గురువారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వేద పండితులు మంత్రోత్సవాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాకులు మాట్లాడుతూ మహాభారత ఉత్సవాలు ఈనెల 10వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 28వ తేదీన జరిగే పుష్ప యాగంతో మహాభారత ఉత్సవాలు పూర్తవుతాయన్నారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఎగువ రామాపురానికి చెందిన ఆడి రామకృష్ణారెడ్డి కుమారులు ఆడి రంజిత్ కుమార్ రెడ్డి, ఆడి విజయ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ మహాభారత ఉత్సవాల్లో భాగవతారిణి అనసూయ చే హరికథ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి ప్రతిరోజు పౌరాణిక నాటకాలు తోపాటు వివిధ రకాల కళా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

## శశిధర్ రెడ్డికి హరిప్రసాద్ రెడ్డి పరామర్శ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బంగారుపాళ్యంలో మామిడి రైతులు సమస్యలు పరిష్కారా నికి విచ్చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసి ఎందుకు వెళ్లిన యువజన విభాగం నాయకుడు



శశిధర్ రెడ్డి పై పోలీసులు విచక్షణా రహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయనను వైఎస్సార్సీపీ ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి హరిప్రసాద్ రెడ్డి గురువారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతు సమస్యల గురించి మాట్లాడిన అధికార పార్టీని ప్రశ్నించిన దాడులు చేస్తారా అని ఆగ్రహించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అండగా నిలవాల్సిన పోలీసులు సామాన్యులపై దాడులకు దిగడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కొందరు పోలీసులు అధికారపార్టీకి కొమ్ము కాయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరేంద్ర వర్మ, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతు మురళీధర్, యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ హేమంత్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జంగం రెడ్డి కిషోర్ దాస్, విద్యార్థి నాయకులు కొండ వెంకటరమణరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కొర్లగుంట లోని ప్రైమరీ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, జనసేన పార్టీ ఆకేపాటి సుభాషిణి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ప్రతిష్టాత్మకంగా తీసుకొని తల్లిదండ్రులు టీచర్స్ విజయవంతం చేశారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యాసామర్థ్యాలను మెరుగుపరచుకొని వారి ఉన్నతకు కృషి చేస్తున్నారు అని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు పాత్ర కీలకమని ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు మార్గదర్శకాలను పాటిస్తూ భవిష్యత్తులో ఉన్నత బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తమసున్నీసా బేగం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలు నాణ్యతను భవిష్యత్తుకు నిదర్శనాలు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఖాదర్ భాష, టాటా క్యాన్సర్ ట్రస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ మహమ్మద్ జావేద్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి స్కిట్ ఇంజనీరింగ్ కాలేజీని పరిశీలించిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధం స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పున ప్రారంభం నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం కళాశాలను పరిశీలించారు , కళాశాలలో ఎటువంటి సదుపాయాలు కావాలో సంబంధిత అధికారులను ఉపాధ్యాయులును అడిగి తెలుసు కున్నారు , ఇంజనీర్ కళాశాల పునప్రారంభానికి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని 120 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసిందని , ఈ నిధులతో కళాశాలకు కావలసిన సదుపాయాలు కల్పించే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిట్ ఇంజనీర్ కళాశాలను పునప్రారంభానికి ప్రభుత్వం120 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఈ నిధులతో మాజీ మంత్రి తన తండ్రి అయినటువంటి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయాలు నెరవేర్చే దిశగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించి కళాశాలకు పూర్వం తీసుకొని వచ్చి రాష్ట్రం అతిపెద్ద కళాశాలగా తీర్చిదిద్దు తామని, ఈ కళాశాలలో స్థానికంగా ఉండే ఇంజనీర్ విద్యార్థులకు ఎక్కువ శాతం సీట్లు ఇచ్చే విధంగా కార్యాచరణ చేపడుతు న్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తనకు మరో శుభవార్త చెప్పారని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్పేస్ కళాశాల మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని త్వరలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో మెడికల్ కళాశాల మరియు స్పేస్ కళాశాలను నియోజకవర్గంలో ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు విద్యార్థులు విద్యార్థినిలు బయట ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన అవసరం లేదని శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని మెడికల్ కళాశాల, స్పేస్ కళాశాలలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో రానుందని తెలియజేశారు.

### అగ్రహార పేట సాయిబాబా మందిరంలో

## వైభవంగా గురు పూర్ణిమ వేడుకలు



**నాయుడు పేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని అగ్రహార పేటలో వెలసి ఉన్న శ్రీ సాయిబాబా మందిరంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా కు పాలాభిషేకం విశేష పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా అగ్రహార పేట సాయిబాబా మందిరం లో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. ఆలయం లోపల స్వామి వారి విగ్రహాన్ని పలు రకాల పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి కున్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రేపు అదేవిధంగా అభిషేకము అన్నదాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అనంతరం సాయంత్రం నగరవచ్చ ఉంటుందని భక్తులు విరివిగా పాల్గొని బాబా తీర్థప్రసాద్ స్వీకరించి ఆయన కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ మురళీధర్ రెడ్డి, అధ్యక్షులు దాసరి ప్రభాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు మారం రెడ్డి ముత్యాల రెడ్డి, కొణిజేటి వెంకటేశ్వర బాబు, కార్యదర్శి చింతపూడి శ్రీధర్ కుమార్, కోశాధికారి పూనాటి తిరుమల నాయుడు, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, గంధవల్లి సిద్ధయ్య, కలత్తూరు జయచంద్ర రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల సంస్కృతం, తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థిలో అజ్ఞానాన్ని పారద్రోలి వెలుగులు నింపే మహోన్నత వ్యక్తి గురువు మాత్రమే నని పేర్కొన్నారు. వ్యాస మహర్షి జన్మదినాన్ని గురుపౌర్ణమిగా జరుపుకుంటామని, గురువును గౌరవించినప్పుడే విద్యార్థికి సంపూర్ణ జ్ఞానంతో కూడిన విద్య అబ్బుతుందన్నారు. అనంతరం గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచ పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పరమేశ్వర, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ కోటీశ్వరయ్య, అధ్యాపకులు డాక్టర్ మాదన్న, డాక్టర్ కొండలరావు, వసంతకుమారి, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.





### గురుదక్షిణామూర్తికి

## విశేష పూజలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలో చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వ్యభిచార గృహంపై అలిపిరి పోలీసుల దాడి..

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి సుజాతనగర్ లో మాటుగా నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై అలిపిరి పోలీసులు దాడులు చేశారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి కొత్తపల్లి సుజాత నగర్లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్కు చెందిన మహిళలను తీసుకొచ్చి సెల్ ఫోన్ల ద్వారా విటులను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తుండే వాడు. ఈ విషయం అలిపిరి పోలీసులకు తెలియడంతో సిఐ రామకిషోర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆర్గనైజర్తో పాటు నలుగురు మహిళలు, ఒక విటుడి ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవాలు...!

## పుష్ప పల్లకిలో శ్రీ శిరిడీ సాయిబాబా ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని..



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు నేడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. బాబాను దర్శించుకుని, ఆలయ ప్రాంగణం నుంచి నిర్వహించిన ఊరేగింపులో ఆయన స్వయంగా పాల్గొని వాహనాన్ని మోశారు.గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చక బృందం, కూటమి నాయకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు సాయినాధుని దర్శనం కల్పించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరుతోనూ, ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరుతోనూ ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

**గురుపౌర్ణమి ప్రాముఖ్యతపై ఎమ్మెల్యే నాని:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా జరుపుకుంటారని తెలిపారు. గురువులకే గురువు అయిన వ్యాస మహర్షి జన్మదినాన్ని యావత్ భారతదేశం గురుపౌర్ణమిగా వేడుకగా జరుపుకుంటుందని చెప్పారు. దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామి, శిరిడీ సాయినాధుడు, రాఘవేంద్ర స్వామిని గురుపౌర్ణమి రోజున ఆరాధిస్తే మంచి శుభ ఫలితాలు కలుగుతాయని వివరించారు. మతాలకు, ప్రాంతాలకు, కులాలకు అతీతంగా శిరిడీ సాయినాధుని సేవించడం వలన ఎంతో మానసిక ప్రశాంతత, కార్యసాధన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయినాధుని దర్శనం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. సాయినాధుని ఆశీస్సులతో చంద్రగిరి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి కలుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని సాష్టాంగ నమస్కారం చేస్తూ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాని కూటమి నాయకులను, భక్తులను, పట్టణవాసులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.

# ఫోటో జర్నలిస్ట్ ను పరామర్శించిన సీ కే లావణ్య



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మామిడి రైతులను పరామర్శించడానికి బుధవారం పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండలానికి విచ్చేసిన సందర్భంలో వైకాపా అల్లరి మూకల దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ ని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి సి కె లావణ్య గురువారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా వుంటామని దైర్యం చెప్పి అనంతరం శివకుమార్ ఆరోగ్య పరిస్థితిపై అపోలో డాక్టర్ అని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# తల్లిదండ్రుల పాత్ర కీలకం ట్రాఫిక్ సిఐ నిత్య బాబు

**చిత్తూరుఅర్బన్, మేజర్ న్యూస్.:** విద్యార్థుల విద్య సామర్థ్యం పెంపు తల్లిదండ్రుల దే కీలకపాత్ర అని చిత్తూరు ట్రాఫిక్ సీఐ నిత్య బాబు అన్నారు.ఈ సందర్భంగా గురువారం నగరంలోని ఓ పాఠశాలలో జరిగిన మెగా %ూవీ% లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ..తల్లిదండ్రులు విద్యార్థుల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సోషల్ మాధ్యమాలకు దూరంగా ఉంచాలన్నారు. వారి చదువు పట్ల శ్రద్ధ వహించేలా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలన్నారు.

# విద్యార్థులు నిర్లక్ష్యం వహించరాదు- సీఐ సంగమేశ్వర రావు




**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి విద్యను నిర్లక్ష్యం చేయకుండా,విద్యపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నా యుడుపేట రూరల్ సీఐ సంగమే శ్వర రావు విద్యార్థులకు సూచించారు. ఆయన మండల పరిధిలోని మావిళ్ళపాడు మోడల్ స్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన టీచర్స్- పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్.సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకించి ఒక బృహత్తర కార్యక్రమంగా నిర్వహించడంతో తల్లిదండ్రులకు, పాఠశాలలో బోధిస్తున్న విద్యాభ్యాసం,అక్కడ పరిస్థితులు పరిశీలించి తెలుసుకోవడానికి ఇదో ఒక మంచి అవకాశం అని తెలిపారు.ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు వారికి అవసరమైన యూనిఫామ్ బూట్లు,తోపాటు తల్లుల ఖాతాలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15000 మంజూరు చేయడం ఎంతో ఉపయోగకరమని అన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులు కలలు నిజం చేయడానికి విద్యార్థులు విద్యాభ్యాసంలో మంచి పునాదులు వేసుకోవాలని ఆ పునాదులపైనే బంగారు భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తు పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రొంపిచెర్ల మేజస్ న్యూస్:** రొంపిచెర్ల పోలీస్ స్టేషన్లో చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం రొంపిచెర్ల, కల్లూరు పోలీస్ స్టేషన్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ సిబ్బంది పనితీరు, విధులు ముఖ్యమైన కేసులు దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డ్ ను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకుంటున్న చర్యలను గురించి సమీక్షించారు. బ్లాక్ స్పాట్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘన పై చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులో రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్పీసీ కేసుల రికార్డులను పరిశీలించారు. వివిధ కేసుల్లో ఇంత వరకు అరెస్టు చేయని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. హత్యలు, హత్యాయత్నాలు, మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు కేసుల రికార్డులు పరిశీలించారు. రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ లో రికార్డులను సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, లోకల్ యాపుల మోసాలు, గుట్ట నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లలో నమోదైన కేసుల్లో నైపుణ్యత, సాంకేతి పరిజ్ఞానాన్ని ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి సకాలంలో కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హెూటల్స్ వద్ద నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సమర్థవంతమైన నేర నియంత్రణ నివారణ చర్యలు చేపట్టాలని, రాత్రిళ్ళు, పగలు నిరంతరం బీట్ ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్ల కదలికలు, వారి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి నేరాల అడ్డు కట్ట వేసేందుకు కృషి చేయాలన్నారు. భూవివాదాలు, పాత గొడవలను పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సీఐ సూర్యనారాయణ, కల్లూరు, రొంపిచెర్ల ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**సూళ్లూరుపేట బాలికల పాఠశాలలో జరిగిన మెగా పీటీఎంలో పాల్గొన్న ఎమ్మెల్యే. ఆహ్లాదకర వాతావరణంలో సాగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం.**

# బాగా చదివి మీ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురండి

**ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ**

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా” నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాలు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. గురువారం పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే విజయశ్రీ పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఉన్న పరిస్థితులన్నీ పరిశీలించారు. ఆతర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి నడవడిక ఎలా ఉంది, వారు ఎందులో రాణిస్తున్నారు ఇలాంటి విషయాలు తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ మీట్ పెట్టారన్నారు. ఇక్కడ ఎవైనా లోపాలు ఉంటే తెలుసుకోవచ్చని మీ పిల్లలను కూడా మార్చే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల చొప్పున సాయం అందించారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కానుక కిట్లు కూడా అందజేశామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న లక్ష్యంతోనే మంత్రి నారా లోకేష్ బాబు పని చేస్తున్నారన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని డొక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతోనే భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. మీ ధ్యాస చదువు, ఆటల మీద తప్ప మరే ఇతర వాటిపై ఉండకూదన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్తగా ధైర్యంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి మీద నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కష్టపడి చదవడం మీ బాధ్యత అయితే.. మీరు చదివిన చదువులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది అన్నారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే డా” నెలవల విజయశ్రీ అన్నారు. అనంతరం10వ తరగతిలో 500 మార్కులకు పైగా వచ్చిన 25 విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ డా” శివప్రసాద్, సుధాకర్ రెడ్డి, అలవల శ్రీనివాసులు చిట్టేటి పెరుమాళ్, ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ కే మృదుల, వైస్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్** చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందర ఊరు గ్రామంలో స్వయంభుగా వెలసిన వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం ఐదు గంటలకి గణపతి హెూమం, ప్రత్యేక అలంకరణలతో దూపదీప నైవేద్యం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రతి పౌర్ణమికి ఈ దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామస్తులే కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ ధర్మకర్త మురగయ్య తెలిపారు.

## తులసి నాదం నాయుడుకు సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి సందర్భంగా సత్కారం పౌర్ణమిని పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి. తులసినాదం నాయుడు ను స్వావలంబి భారత్‌అభియాన్ జిల్లా అధ్యక్షుడు యు.ఎస్ ఉమామహేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సృష్టిలో భగవంతుని ప్రతిరూపంగా గురువును భావించడం మన సంప్రదాయమని తెలిపారు. తులసినాథం నాయుడు మాట్లాడుతూ సమాజంలోని అజ్ఞానాన్ని పారద్రోలడమే నిజమైన గురువుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర రామారావు, గురుమూర్తి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు గృహ హింస చట్టం గురించి అవగాహన

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు టైలరింగ్ శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు గృహహింస చట్టం గూర్చి జూనియర్ సివిల్ జడ్జ్ లిఖిత అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు న్యాయం జరగాలని కేంద్ర ప్రభుత్వం 2005వ సంవత్సరంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. వేధింపులకు గురివుతున్న మహిళలకు ఈ చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ న్యాయవాది అరిఫుల్ల ఖాన్, ఏపీఎం మొగిలిశ్వరయ్య, మహిళలు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం - ఎమ్మెల్యే

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో వారు పొందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ఎటువంటి సదుపాయాలు కావాలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అడుగడుగున ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి హారతులతో నిరాజనాలు పట్టారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు తనకు తెలియజేయడం ఆనందంగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో కొన్ని సమస్యలను గ్రామస్తులు తనకు తెలియజేశారని, సమస్యలను వెనువెంటనే పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు సుపరిపాలన అందజేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు.



## ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా వైద్యానికి శాఖ అధికారికి సుధారాణి పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరం లోని ప్రశాంత్ నగర్ పరిధిలో గల మండల ప్రజా పరిషద్ ఉన్నత పాఠశాలలో "తల్లితండ్రులు –ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం "ఉదయం 9 గ.నుంచి మధ్యాహ్నం 2గం వరకు జరిగినది. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లితండ్రుల తో ఆత్మీయ పాలకరింపుతో ముఖాముఖీ సంభాషణలతో పాఠశాల అభివృద్ధి కోసం తీసుకొన వలిసిన చర్యలు, మరుగుదొడ్ల శుభ్రత, తాగున్నీరు, ప్రహరీ గోడ నిర్మాణం,పరిసరాల పరిశుభ్రత,పిల్లల వ్యక్తి గత ఆరోగ్య పరిశుభ్రత పై అవగాహన పైన చర్చలు జరిపి వారి సలహాలతో అభివృద్ధి చర్యలు తీసుకొనుటలో తల్లితండ్రుల సహకారం చాలా అవసరం.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిజ్ఞ, సహబంతి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారులు డాక్టర్లు ప్రవీణ, పూజిత, నవీన్‌తేజ్‌రాయ్, హెడమాస్టర్, టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు పాఠశాలలో వారి ప్రవర్తన పై దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని ప్రధాన ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ బాబు పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలో అనుప్పల్లి పంచాయితీ గోకులాపురం, అనుప్పల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల పూర్తి బాధ్యత తీసుకుని విద్యతో పాటు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని ,విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్ట్ పై మరింత ఎక్కువ దృష్టి సాదించి వారి విద్యా ప్రమాణాలను పెంచాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తే వారిని భవిష్యత్తులో ప్రయోజకులుగా చూడవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాల పట్ల తల్లిదండ్రులకు భరోసా కలిగించేలా విద్యా బోధన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు గీటుగా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, మంచి వాతావరణ పరిస్థితుల మధ్య విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ఉపాధ్యాయురాలు కె, లీలావతి, హేమలత, రెడ్డమ్మ ఉపాధ్యాయులు పివీఎస్ రాజు, వాసు దేవయ్య ,అంగన్వాడి టీచర్ పి, ప్రమీల , హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం, ఆర్, కృష్ణవేణి, ఆశ వర్కర్ రాజేశ్వరి,రమణ, ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బిందు మాధవి, విజయ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, జవాది ప్రకాష్ యాదవ్, దేవరాజులు రాయల్, సోమురాయిల్, జవహర్ రాయల్, వెంకటేష్ నాయుడు, చిట్టిబాబు, సురేష్ తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే



**తడ మేజర్‌న్యూస్:** తడ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ డే ఆయా పాఠశాలల్లో మండల విద్యా శాఖ అధికారి మల్లికార్జునరావు ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మెగాపేరెంట్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తడ మండలం అండగుండాల మోడల్ ప్రైమరీస్కూల్ నందు హెడ్మాస్టర్ రఘురామయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరితోపాటు మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, మరియు గ్రామ పెద్దలు సుధాకర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నత్తం.మోహన పాల్గొన్నారు. తడ కండ్రిగ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సురేంద్ర ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. అక్కడ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న 15000 రూపాయలకి తల్లి తండ్రులు తమ సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని. పాఠశాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్నటువంటి వివిధ రకాల సదుపాయాలు సౌకర్యాలు డొక్కా సీతమ్మ మధ్యాహ్నము యూనిఫామ్‌లు మరిన్ని వీటి గురించి తల్లిదండ్రులకు వివరించారు. అండగుండాల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి చెంచు కృష్ణ పాఠశాల పిల్లలకు నోటు పుస్తకాలు, పలకలు,స్టేషనరీ అందించి పూర్తి స్థాయిలో బడికి తమ మద్దతు ఉంటుందన్నారు. అనంతరం తల్లి తండ్రులు ఉపాధ్యాయులు అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. రంగవల్లిల పోటీల్లో పాల్గొన్న మహిళలకి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉస్మాన్ భాష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం

**పలమనేరు మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ 2.0 సమావేశాలు జరిగినవి. ఈ మెగా పి.టీ.ఎం మీటింగ్ ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమం తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారు. సమాజం అంశం పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారు. తెలుసుకోవడానికి, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నుండి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నుండి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారు. పరస్పరం తెలుసుకోవడానికి ఒక మంచి వేదిక మెగా పి.టి.ఎం 2.0 లో భాగంగా పలమనేరు మండలంలో ఎంపీడీవో ఆర్ భాస్కర్, ఎమ్మార్వో ఇంభనాదం, ఆర్‌డబ్ల్యు సిఏఈ లోకనాథం, ఎంఈఓ పి.లీలారాణి బాలసుందరంను పర్యవేక్షించే అధికారులుగా ఉన్నారు. పట్టణంలోని గవర్నమెంట్ బాలుర ఉన్నత పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల, ఎంపి పి ఎస్ విద్యానగర్ పాఠశాలనులలో జరుగుతున్న మెగా పి.టీ.ఎం సమావేశాలను సందర్శించడం జరిగిందన్నారు. గవర్నమెంట్ బాలురు పాఠశాలలో జరుగుతున్న మెగా పేటీఎంలో మాట్లాడుతూ ఏక్‌పెయిడ్ మాకే నామ్ ఫర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్క అందజేయపడుతుందని మొక్కను నాటి నాలుగు సంవత్సరాల పాటు సంరక్షించాలని ప్రతి విద్యార్థికి గ్రీన్ పాస్పోర్ట్ అందజేయబడుతుందని, తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం అందజేస్తున్న వంటి నగదును సద్వినిగంపరచుకోవాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం వసతి కల్పించడం జరిగిందని వారమునకు 5 కోడి గుడ్లు మూడు రోజుల పాటు చిక్కీలు, మూడు రోజులపాటు చికిత్స రాగి జావా పౌష్టికాహారం అందజేయబడుతుందని, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర పథకం కింద విద్యార్థికి కావలసిన నోటుపుస్తకాలు అచ్చు పుస్తకాలు బ్యాగు యూనిఫామ్ షూస్, మండలంలో 22 ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేసి ప్రతి తరగతికి ఒక విద్యార్థి ఒక ఉపాధ్యాయుడిని ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుని ,డిజిటల్ విద్యలో భాగంగా ఐ.ఎఫ్‌పి ప్యానలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంషీర్, ఉపాధ్యాయులు బృందం, కౌన్సిలర్ నాగరాజు, మండల అధికారపార్టీ లీడర్స్ మురళి, కుట్టి, గిరి, ఖాదర్ మయుద్దీన్ పాల్గొన్నారు.



## సాయిబాబా సేవలో బొజ్జల రిషిత రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** గురు పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం, చెన్నై రోడ్డు వద్ద గల సాయిబాబా స్వామిని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి దర్శించుకున్నారు. దేవస్థానం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం అభివృద్ధికి ఇది ఒక సరికొత్త మైలురాయి



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం అభివృద్ధి కోసం 2014 నుండి 2019 కాలంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం భూమిని ఇవ్వగా, ఆ భూమి యజమానులకు న్యాయం చేయ డంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తన సంకల్పాన్ని నిరూపించారాని కుప్పం ఇంచార్జి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు అన్నారు. గురువారం భూముల యజమానులకు 25 కోట్లు వడ్డీ, చక్రవడ్డీ సహా నష్టపరిహారం రూపంలో అందజేయడం జరిగిందని ఇది చంద్రబాబు సంకల్ప నిబద్ధ తకు ప్రతీక అన్నారు. ఈ నష్టపరిహార చెక్కులను కడ సలహా కమిటీ సభ్యులు కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ , ఆర్డీఓ కె. శ్రీనివాసులు రాజు, డాక్టర్ సురేష్ బాబు, రాజ్ కుమార్, రామచంద్ర వెంకటేష్ , సతీష్, రఘుపతి, సుగ్గునమ్మ గ సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, "కుప్పం అభివృద్ధికి ఇది ఒక సరికొత్త మైలురాయి. భూమి ఇచ్చిన రైతులకు న్యాయం చేయడమే కాక, వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి కుప్పం ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు.

## వేడుకగా చండి హెూమం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** గురు పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో గురువారం చండీ హెూమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెూమ మండంలో గంగమ్మ ఉత్సవమూర్తిని కొలువు తీర్చి అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా చండీ హెూమం చేపట్టారు. ఉదయం 8.45 గంటలకు ఆరంభమైన అమ్మ వారి చండీహెూమం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహుమతితో చండీహెూమం పరిసమాప్తమైంది. హెూమంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎ.జయకుమార్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలు అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**ఏర్పేడు మేజర్‌న్యూస్:** గురువారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో జడ్పీ హైస్కూల్ ఎలిమెంటరీ స్కూల్ నందు జరిగిన పిటియం 2.0 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలను విద్య మంత్రి నారా లోకేష్ ఆశయాల గురించి విద్యార్థులకు విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ సారధ్యంలో ఏవిధంగా విద్యార్థులకి తల్లికి వందనం ఏర్పాటు చేసిన విధానాన్ని విద్యకిస్తున్న ప్రాధాన్యతను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి తోపాటు విద్యా కమిటీ చైర్మన్ చెంచురెడ్డి మండల పార్టీ నాయకులు కృష్ణవేణి మహేష్ రెడ్డి విద్యా కమిటీ ఉపాధ్యక్షులు శారద ప్రధానోపాధ్యాయులు యువరాజులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోనే జరిగింది

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో గురువారం ఏర్పేడు మండలం ఇసుకతాగేలి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజనాయుడు, పేరం ధనంజయులునాయుడు, మోహన్ నాయుడు, చంద్రారెడ్డి, రవినాయుడు, బాబునాయుడు, రాచేతి సుబ్రహ్మణ్యం, ప్రసాద్ నాయుడు, మహేష్ రెడ్డి, బాలాజీ రెడ్డి,హంస, గోపాలరెడ్డి, కృష్ణవేణి. రేవతి, గౌరీ. ఎంపీటీసీ మునిరెడ్డి, సూరినాయుడు, మధు.యూనిట్) మునికృష్ణయ్య, మునిరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, గురువారెడ్డి, వెంకటయ్య, రావణయ్య, నాదమునిరెడ్డి, గొల్లసుబ్బు యాదవ్, రవి, మణి, దయాకర్, మునెయ్య. డాక్టర్ మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, ఇసుక తాగేలి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## కూటమితోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే నెలవల



**ఓజిలి,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. గురువారం ఓజిలి మండలంలోని కర్ర బల్లవోలు, సగుటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెందోడు నారాయణరెడ్డి, గిద్దలూరు ఉదయ భాస్కర్ రెడ్డి, బెల్లం ప్రభాకర్ నాయుడు, ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం వారికి పూల మాలలతో కర్పూర హారతులతో భాజా భజంతరిలతో పూల వర్షం కురిపిస్తే ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమంతోపాటు అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఇది జీర్ణించు కోలేని వైసిపి నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్‌కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్యయాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్‌నాయుడు, బచ్చల రవీంద్రారెడ్డి, డాక్టర్ దార అంకయ్య, కలపాటి వేణు,మల్లికార్జున్ రెడ్డి, మంగళపూరి ఫ్రాంక్లిన్ , కోటేశ్వరరావు, మస్తాన్ రెడ్డి, సుబ్బారావు, శంకర్ రాజు, సుబ్రమణ్యం రాజు, కమలాకర్, పుల్లయ్య, మెహన్ రాజు, వెంకటేశ్వర్లు, రాజేష్ నాయుడు,అల్లా బక్ష, ఎపీవో చెన్నయ్య, ఎపీఎం, బెల్లం వెంకటేశ్వర్ నాయుడు, బెల్లం చంద్రశేఖర్ నాయుడు, సుబ్బారెడ్డి, మల్లికార్జున రాజు, దామోదర్, కార్తీక్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా పిటిఎం 2.0 కార్యక్రమం



**శాంతిపురం మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో గురువారం ఘనంగా పేరెంట్ టీచర్ మీట్ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రాళ్ళబూదుగూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల మరియు ఉపాధ్యాయుల మెగా సమావేశమునకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో ప్రేమ్‌రాజ్ కుమార్ హాజరైనారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో రెండవ సారి ఈ మెగా తల్లితండ్రుల, ఉపాధ్యాయుల సమావేశమును నిర్వహించడమైనదని. ఈ సమావేశము వలన తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు బలమైనా సంభందం ఏర్పడి విద్యాప్రమాణాలు తెలుసుకొనుటకు మరియు పాఠశాల అవసరములు తెలుసుకొనుటకు అవకాశము కలుగుతుందని తెలిపారు. ఈ సంధర్భముగా పాఠశాల పి ఎం సి చైర్మెన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ పాఠశాలకు కాంపౌండు వాలు మరియు త్రాగునీటి బోరు సౌకర్యం కల్పించవలసినదిగా కోరారు. ఏపీ మోడల్ స్కూల్ నందు పి టీ ఎం 2.0 కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మంచి సత్సంబంధాలు మరియు విద్యా వ్యవస్థలో చేస్తున్న పనుల గురించి వివరించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. తదనంతరం విద్యార్థుల తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, పిఎంసి చైర్మన్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు పంపిణీ

### సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లతా
### రూరల్ మండలాధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు మూలం చంద్రమోహన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ సమావేశానికి రూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ చెరకుల జనార్దన్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మండలాధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచే గురువులు తల్లిదండ్రుల మాటలు శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదివి లక్ష్యానికి చేరుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రీడల పట్ల దృష్టి సారించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. చదువుతోపాటు క్రీడలను అలవర్చుకోవడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత మానసిక ప్రశాంతత అలబడుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మూలం చంద్రమోహన్ రెడ్డి పలకలు, నోటి పుస్తకాలు పంపిణీ చేశారు.

**సమస్యల వలయములో ప్రభుత్వ పాఠశాల...** అగ్రహారంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ సందర్భంగా పాఠశాలల్లోని పలు సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులు మండల అధ్యక్షుడు మూలం చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు కావలసినన్ని తరగతుల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రెండు ఆదనపు గదులు కావాలని కోరారు. మరుగుదొడ్లు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు ఈ విషయాన్ని గతంలో పలుమార్లు మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి సర్పంచ్ నేతృత్వంలో తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నారు. ప్రాథమిక పాఠశాల రోజురోజుకు శిథిలం అవుతోందని వెంటనే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు స్పందించిన మండల అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి వెంటనే సమస్యలు అన్నింటిని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.